సూర్య
17 వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 30 జూన్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 211
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం నవమి మ.1.17, రేవతి ఉ.9.10, వర్జ్యం తె.3.54 నుంచి 5.24 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు

## మాకు ప్రత్యేక హోదా
# ఇవ్వాల్సిందే



**కేంద్రానికి బీహార్ సీఎం నీతీశ్ కుమార్ మెలిక**

- పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం తేవాలి
- పార్టీ సమావేశంలో కీలక తీర్మానానికి ఆమోదం
- అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయడం కోసమే హోదా అంశం

కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న నీతీశ్కు మార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీ మోదీ సర్కారుకు గట్టి మెలిక పెట్టింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా కాకముందే తమ డిమాండ్లకు తెరతీసింది. తమ రాష్ట్రం బిహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని అడిగింది. ఈమేరకు పార్టీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసింది.

6 లో

## జయహో భారత్

**ఉత్కంఠ పోరులో టీమిండియా విజయం.. 17 ఏళ్ల నిరీక్షణకు తెర!**




వివరాలు-9లో

## ఎమర్జెన్సీ అంశం ఇప్పుడెందుకు?

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు సరికాదు
- స్థాయికి తగ్గట్టు స్పీకర్ మాట్లాడాలి
- అసందర్భంగా ఎమర్జెన్సీ గురించి మాటలెందుకు?
- ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మండిపాటు

ఎమర్జెన్సీ అంశంపై లోక్సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. స్థాయికి తగినట్లు ఆయన సభలో మాట్లాడలేదని విమర్శలు గుప్పించారు. శనివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్న పవార్.. స్పీకర్పై ఈ వ్యాఖ్యలు చేశారు.



6 లో

## పెన్షనర్ల ఇళ్లకు
# సీఎం చంద్రబాబు

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్‌దారులకు బహిరంగ లేఖ
- జులై 1న పెరిగిన పెన్షన్‌లు అందజేయనున్న కూటమి ప్రభుత్వం
- తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇళ్లకు వెళ్లనున్న సీఎం చంద్రబాబు
- వారికి తన చేతులమీదుగా పెన్షన్ల పంపిణీ

ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్దారులకు బహిరంగ లేఖ రాశారు. ప్రజల ఆశలు, ఆకాం క్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. 'మీకు అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. మేనిఫెస్టోలో చెప్పి నట్లు పింఛన్ ను ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. జులై 1 నుంచే పెంచిన పింఛన్లు ఇంటి వద్దే అందిస్తాం.



2 లో



సూర్య వెబ్‌సైట్



సూర్య ఈ - పేపర్

## నేడు డిప్యూటీ సీఎం భట్టి
# ఖమ్మం పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



6 లో

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మంలో జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు.

## వరంగల్‌ను మరో
# హైదరాబాద్ చేస్తా

- ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డులను నిర్మిస్తాం
- భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంతడ్డి కీలక హామీ ఇచ్చారు. ఈరోజు (శనివారం) వరంగల్లో పర్యటించారు.



6 లో

### అంతా ఇంతే!




జగన్ బాధితుల కోసం ప్రత్యేక మంత్రిని ఏర్పాటు చేద్దాం సార్

## కొండగట్టు అంజన్న సన్నిధిలో
# డిప్యూటీ సీఎం పవన్

- ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న పవన్ కళ్యాణ్
- భారీగా తరలివచ్చిన అభిమానులు
- సంప్రదాయ పద్ధతులలో అహ్వానం పలికిన ఆలయ పూజారులు
- కోలహాలంగా సాగిన ఏపీ మంత్రి పవన్ కొండగట్టు పర్యటన



7 లో

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లాలోని కొండగట్టు క్షేత్రం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పవన్ కల్యాణ్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం అందించారు.

## డీఎస్ చివరి కోరిక తీరింది

- భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

డీఎస్ భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా కప్పి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టాలని సీఎం రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఆయన పార్థివదేహాన్ని తన సొంత ఊరు నిజామాబాద్ కు తరలిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత డీ శ్రీనివాస్ శనివారం తెల్లవారి 3 గంటలకు మరణించారు.



6 లో



## డయేరియా నివారణకు తక్షణమే స్పెషల్ డ్రైవ్ : పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి... వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకై అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. మంచినీటి పైపుల్లో లీకేజీలు ఉంటే 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లో చెత్తాచెదారాన్ని జూలై నెలాఖరుకల్లా తొలగించాలని ఆదేశించారు. అమరావతి సచివాలయంలోని ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్రంలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దానికి తగ్గట్లుగా ముందస్తు నివారణ చర్యల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కమిషనర్లకు సూచించారు. ఇప్పటి వరకూ మున్సిపాల్టీల్లో ఎక్కడా డెంగ్యూ కేసులు రాలేదని, అక్కడక్కడా డయేరియా కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. దీనిపై వైద్యారోగ్యశాఖ అధికారులతో కూడా చర్చించారు. డయేరియా నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, డ్రెయిన్‌లలో చెత్తను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తాచెదరాన్ని తొలగించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు దాదాపు రూ.50 కోట్లను త్వరలో విడుదల చెయ్యనున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్లు వారి కార్పొరేషన్లలో అమలు చేయబడుచున్న పలు కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థిక పరిస్థితిని వివరించడంతో పాటు తాగునీరు సరఫరా మెరుగుకు, మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి, డ్రెయిన్‌లలో మురుగు తొలగింపుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# మాఫియా అడ్డాగా కాకినాడ..

● స్పెషల్ ఫోకస్ పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ● గోడౌన్లపై వరుస దాడులతో సంచలనం సృష్టిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్ ● వేలాది టన్నుల పిడి రైస్ మాఫియా ఎగుమతులు చేస్తున్నట్టు వెల్లడి ● మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో ప్రత్యేక సమావేశం ● ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం వస్తుండటంతో సర్వత్రా చర్చ

కాకినాడ.... బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచి జనసేన నేతలు దూకుడుగా పని చేస్తున్నారు. పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఒకేఒక్కడు సినిమాలో హీరో తరహాలో ప్రజల మధ్యకు వెళ్లి మరీ సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నారు. ఇందులో భాగంగానే మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా కాకినాడలోని రేషన్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. కాకినాడలో రేషన్ మాఫియా పెట్రేగిపోతోందని, ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖపై రెండో రోజు నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. అధికారులపై ధ్వజమెత్తారు నాదెండ్ల మనోహర్. కాకినాడ పోర్ట్ నుంచి విదేశాలకు సరుకులు వెళ్తున్నాయని, ఈ విషయం స్థానిక అధికారులకు తెలియదా.. తెలిసినా తెలియనట్లు ఉంటున్నారా అంటూ మండిపడ్డారు.

కాకినాడలో జరుగుతున్న రేషన్ అక్రమాలపై పూర్తిస్థాయి సీఐడీ విచారణ కోరతామని ఆయన వెల్లడించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అది ఎవరైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. టోల్గేట్ల దగ్గర సీసీటీవీ కెమెరాల ఆధారంగా విచారణ జరుపుతాం. కాకినాడలో జరిపిన తనిఖీల్లో తొలిరోజున 6 గోదాముల్లో లోపాలను గుర్తించాం. రేషన్ బియ్యం అక్రమ నిల్వలను గుర్తించాం. దాదాపు 7,615 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాం. ఇలాంటి అక్రమాలను ఈ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించదు. వీటిపై అతి త్వరలోనే ఉక్కుపాదం మోపుతాం. ఇప్పటికే చర్యలు ప్రారంభించామని తెలిపారు.

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పర్యటన షెడ్యూల్**

కాకినాడ... డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పర్యటన మూడో తేదీ వరకు కొనసాగనుంది. తొలిరోజున గొల్లప్రోలులో పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన పిఠాపురం జనసేన నేతలతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్లో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, అటవీశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఆ రోజునే అక్కడ జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

మూడో తేదీన ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని సందర్శించనున్నారు పవన్ కల్యాణ్. ఆరోజు సాయంత్రం పిఠాపురంలో నిర్వహించనున్న వారాహి కృతజ్ఞతా సభలో ప్రసంగిస్తారు. అంతేకాకుండా జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు.

అంతేకాకుండా కాకినాడలో వ్యవస్థీకృత మాఫియా ఏర్పడటమే కాకుండా అది వేరే స్థాయిలోకి చేరి ఉందని, తమ సరుకును తీసుకెళ్లడానికి సొంత నౌకను ఏర్పాటు



చేసుకునే రేంజ్కు ఈ మాఫియా చేరిందని నాదెండ్ల మనోహర్ వివరించారు. ఈ మాఫికా కారణంగా కాకినాడ పోర్ట్ అంటే అందరూ భయపడాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ అక్రమాల్లో ఆరు సంస్థల పాత్ర ఉన్నట్లు ఈ తనిఖీల్లో గుర్తించామని, వీటిపై చట్టపరమైన చర్యలు తక్షణం తీసుకుంటామని వివరించారు. ఈ నేపథ్యంలో జూలై 1వ తేదీ నుంచి కాకినాడలో పర్యటించడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ రేషన్ మాఫియా సహా పలు ఇతర అక్రమాలపై కూడా పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టనున్నారని తెలుస్తోంది.

రేషన్ మాఫియాకు ఎలా అడ్డుకట్ట వేయాలి అన్న విషయాన్ని మంత్రి మనోహర్.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్తో కలిసి అధికారులతో చర్చించనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అక్రమాలు, అవినీతికి అడ్డుకట్ట వేసే తీరుపై అధికారులకు మంత్రి, డిప్యూటీ సీఎం దిశా నిర్దేశం చేస్తారని తెలుస్తుంది. దాంతో పాటుగా జూలై 1వ తేదీని ప్రభుత్వం అందించే పింఛన్ కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.

## ఏపీలో రేపు 10 వేల కేంద్రాల్లో 'మన్ కీ బాత్'



అమరావతి.... సార్వత్రిక ఎన్నికల అనంతరం తిరిగి ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీబాత్ కార్యక్రమం ప్రారంభం అవుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి వెల్లడించారు. ఈ రోజు ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా బిజెపి శ్రేణులను ఉద్దేశించి పురందేశ్వరి మాట్లాడుతూ రేపు అనగా ఆదివారం 30వ తారీఖున మన్ కి బాత్ నిర్వహించుకోబోతున్నాము. ప్రతి శక్తి కేంద్ర స్థాయిలో ను, మనకు ఉన్నటువంటి పోలింగ్ బూత్ కమిటీల ఆధ్వర్యంలో మన్ కీ బాత్ వీక్షణ కు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 వేలకు పైగా ఏర్పాటు చేసుకున్న శక్తి కేంద్రాల్లో మన్ కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు చురుకుగా నిర్వహించుకోవాలన్నారు. జిల్లా కార్యవర్గాలు వీటి పర్యవేక్షణ చేయాలన్నారు.

జూలై 8వ తేదీన రాష్ట్ర స్థాయి బిజెపి విస్తృత కార్యవర్గం సమావేశం

ఎన్నికల అనంతరం విస్తృత కార్యవర్గ సమావేశం రాజమహేంద్రవరంలో ఒక రోజు ఏర్పాటు చేసుకుంటున్నామని ఇదే. విషయం ఆడియో కాన్ఫెరెన్సు లో ప్రకటించారు. మండలం అధ్యక్షులు తో సహ జిల్లాలో బాధ్యతలు ఉన్నవారు అదేవిధంగా పార్టీ అనుబంధ మోర్చాలు , డిపార్ట్ మెంట్ లు లో భాధ్యతలు ఉన్నవారు కూడా ఈ సమావేశానికి హాజరు కావడానికి అర్హులు అన్నారు. రాజమహేంద్రవరం లోని సరోవర్ కన్వెషన్ హాలు లో ఏర్పాటు చేయడం జరిగిందని పురందేశ్వరి వివరించారు.

## పోలవరం విధ్వంసానికి అసలు కారకులు
# బీజేపీ, టీడీపీ, వైసీపీలే

● పంతాలకు పట్టింపులకు పోయి రాజకీయ దాడులతో పోలవరం నాశనం ● మోదీ సర్కారు పోలవరంపై సవతి తల్లి ప్రేమ చూపిందన్న షర్మిల ● చంద్రబాబు ఇకనైనా పోలవరం పూర్తి చేయాలని డిమాండ్



అమరావతి ... పోలవరం ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం నిన్న శ్వేతపత్రం విడుదల చేసిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన బాణీ వినిపించారు. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్టు... పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ, వైసీపీలే అని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మించి 28 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్నది దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయం అయితే... పంతాలు, పట్టింపులకు పోయి జీవనాడి పోలవరంపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరొకటి కాదని షర్మిల విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా ఇచ్చిందని, కానీ మోదీ సర్కారు సవతి తల్లి ప్రేమ చూపించిందని, జాతీయ హోదా బాధ్యతను విస్మరించి పదేళ్ల పాటు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం నిర్మించాల్సిన ప్రాజెక్టును తానే కడతానని చెప్పి, పోలవరం సోమవారం అంటూ హడావిడి చేయడం తప్ప బాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం. రివర్స్ టెండరింగ్ పేరిట జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రూ.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం ఖరీదు రూ.76 వేల కోట్లు!

ప్రాజెక్టు కట్టాలంటే మరో ఐదేళ్లు పడుతుందని చెబుతున్న సీఎం చంద్రబాబు గారూ... ఇప్పుడు మోదీ పిలక మీ చేతుల్లోనే ఉంది, కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది... కాబట్టి, రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా పూర్తిస్థాయిలో నిధులు తీసుకువచ్చి పోలవరం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది అంటూ షర్మిల పేర్కొన్నారు.

## వైవీయూ వీసీ, రిజిస్ట్రార్ రాజీనామా.. ఆమోదం

అమరావతి: యోగి వేమన వర్సిటీ(వైవీయూ) ఉప కులపతి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. వారి రాజీనామాలను ఉన్నత విద్యామండలి ఆమోదించింది. వీరిద్దరూ వైకాపాతో అంటకాగినట్లు ఆరోపణలున్నాయి. ఇన్ఛార్జి రిజిస్ట్రార్గా వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. మరోవైపు విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ పదవికి రామచంద్రరెడ్డి రాజీనామా చేశారు. అనంతరం కడపలోని వైవీయూలో ప్రొఫెసర్గా చేరారు.

కడప ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్ సురేంద్ర రిలీవ్

నిబంధనలకు విరుద్ధంగా కడప ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ రిజిస్ట్రార్గా ఉన్న సురేంద్రనాథ్రెడ్డి రిలీవ్ అయ్యారు. ప్రభుత్వం మారడంతో తనను రిలీవ్ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రిలీవ్ చేయాలని నిర్ణయించింది. దీంతో ఆయన తిరిగి వైవీయూలో ప్రొఫెసర్గా చేరనున్నారు. మూడేళ్లపాటు సురేంద్ర ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్గా వ్యవహరించారు.

## కడప విద్యాశాఖ ఆర్జేడీ రాఘవరెడ్డిపై విచారణ

**అవినీతిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**



కడప: కడప జిల్లా విద్యాశాఖ ఆర్జేడీ రాఘవరెడ్డి అవినీతిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణాధికారిగా విద్యాశాఖ అదనపు డైరెక్టర్ను నియమించింది. రాఘవరెడ్డి అక్రమాలపై మంత్రి నారా లోకేశ్కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్గోపాల్రెడ్డి ఇటీవల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఆర్జేడీ రాఘవరెడ్డి గతంలో డీఈవోగా పనిచేస్తున్న సమయంలో వైకాపా నేతలతో అంటకాగుతూ విధులు నిర్వర్తించారు. ఉపాధ్యాయులను దూషించడం, మహిళా ఉపాధ్యాయినులతో అసభ్యకరంగా ప్రవర్తించడం, వారిని ఇష్టానుసారంగా బదిలీలు చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ లేకుండా లంచాలు తీసుకుని బదిలీలు, డిప్యుటేషన్లు చేయడమే కాకుండా వీటిపై ప్రశ్నించిన వారిని విధుల నుంచి తొలగించారు. ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించకున్నా అనుమతులిచ్చారు. 2023, మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు మద్దతుగా పనిచేశారు. ఆయన తీరుపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే నా అంతు చూస్తానని ఆర్జేడీ బెదిరించారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఈయన కోట్లాది రూపాయలు వసూలు చేసి అక్రమ బదిలీలు చేశారు అని భూమిరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.

# విసి ప్రసాద్‌రెడ్డి రాజీనామా చేసినా వదిలిపెట్టం

● ఏయూలో చాలా అక్రమాలు, అన్యాయాలకు అతనే బాధ్యుడు ● ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేస్తాం ● ఏయులో పర్యటించిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం: ఏయూలో చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. ప్రసాద్ రెడ్డి రాజీనామా చేసిన వదిలేది లేదని, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ జేమ్స్ స్టీఫెన్ రాజీనామాలతో యూనివర్సిటీలో విద్యార్థులు సంబరాలు చేసుకుంటున్నారు. వైసీపీ సమయంలో చేసిన అక్రమాలపై, చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు డిమాండ్ చేశారు.

శనివారం ఏయూలో ఎంపీ సీఎం రమేష్, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి వంశీకృష్ణ యాదవ్ రాజీనామాలతో యూనివర్సిటీలో పర్యటించారు. ఉద్యోగులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. న్యాయపరమైన విచారణ చేయిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో రాజకీయాలు ఉండకూడదని అన్నారు. విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదన్నారు. అధ్యాపకులు,విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోని ముందుకు వెళ్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు.

దేశంలో ఎక్కడలేని విధంగా స్పెషల్ ఎగ్జామ్స్ నిర్వహించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనేక అవకతవకలకు



పాల్పడ్డారన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రసాద్ రెడ్డి వలన ఇబ్బందులకు గురైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూకు పూర్వవైభవం తీసుకువస్తామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పులివెందుల కౌన్సిలర్లకు అవినాష్ రెడ్డి బుజ్జగింపులు

● బిల్లులు రాలేదని ఆందోళనలో పులివెందుల వైసీపీ కౌన్సిలర్లు ● బిల్లుల కోసం కోర్టులో పోరాటం చేద్దామని భరోసా ● రెండు వందల యాభై కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ● తమ ఆస్తులు తాకట్టు పెట్టినా అప్పు తీరదని కౌన్సిలర్ల ఆగ్రహం



పులివెందుల : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో పులివెందులకు ప్రత్యేకమైన అభివృద్ధి అథారిటీ ఏర్పాటు చేశారు. ఆ అథారిటీ కేంద్రంగా వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. వాటిని కౌన్సిలర్లే కాంట్రాక్టులు తీసుకుని చేపట్టారు. పనులు వేగంగా చేపట్టారు. అయితే ఎన్నికలకు ముందు వారికి బిల్లులు ఇవ్వలేదు. మరోసారి వైసీపీనే గెలుస్తుందని.. ఆ తర్వాత బిల్లులు మంజూరు చేస్తామని వైసీపీ అగ్రనేతలు చెప్పడంతో వారంతా మిన్నకుండిపోయారు. వైసీపీ ఓడిపోవడంతో వారికి బిల్లులపై ఆందోళన ప్రారంభమయింది.

ఇటీవల జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పాటు పులివెందులలో ఉన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలోనూ వారు జగన్మోహన్ రెడ్డిని బిల్లుల కోసం ప్రత్యేకంగా ప్రశ్నించినట్లుగా ప్రచారం జరిగింది. పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధిచి రెండు వందల యాభై కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్న విషయం తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఆయన సన్నిహితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దామని.. గతంలో తమ ప్రభుత్వం టీడీపీ కార్యకర్తలు చేపట్టిన పనులకు కూడా బిల్లులు ఇచ్చిందన్నారు. ఇప్పుడు బిల్లులు ఇవ్వకపోతే కోర్టుకు అయినా వెళ్లి పోరాడదామని భరోసా ఇచ్చారు.

జగన్ సతీమణి వైఎస్ భారతి రెడ్డితో మహిళా కౌన్సిలర్లు సమావేశమై..బిల్లులు ప్రస్తావన తెచ్చరని చెబుతున్నారు. తమ ఆస్తులు తాకట్టు పెట్టినా అప్పు తీరదని బిల్లులు రాకపోతే సంక్షోభంలో కూరుకుపోతామని వారు చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ప్రభుత్వం మారడంతో ఇప్పుడు ఏమీ చేయలేమని న్యాయపోరాటం చేయడం తప్ప మరో మార్గం లేదని పులివెందుల కౌన్సిలర్లకు జగన్ చెప్పారు. ఇప్పటికిప్పుడు తాము ఆర్థిక సాయం చేయలేమని అన్నట్లుగా తెలుస్తోంది. దీంతో అసంతృప్తికి గురయ్యారని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి రంగంలోకి దిగి కౌన్సిలర్లతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. అందరి సమస్యలనూ జగన్ తెలుసుకున్నారని .. న్యాయపోరాటం చేసి అయినా బిల్లులు ఇప్పిస్తారని అధైర్యపడవద్దని కోరినట్లుగా తెలుస్తోంది.

అయితే బిల్లుల కోసం అయినా కొంత మంది కౌన్సిలర్లు పార్టీ మారాలన్న ఆలోచనలో ఉన్నారని పులివెందులలో ప్రచారం జరుగుతోంది. కొంత మంది కౌన్సిలర్లు టీడీపీ నేతలతో టచ్ లోకి వెళ్లారని తెలియడంతోనే అవినాష్ రెడ్డి కౌన్సిలర్లతో భేటీ అయ్యారని.. పార్టీ మార్పు లాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆర్థిక పరమైనసమస్యలను పరిష్కరిస్తామని బుజ్జగించినట్లుగా చెబుతున్నారు. ముందుగానే బిల్లులు చెల్లించకపోవడంతో వైసీపీ ద్వితీయ శ్రేణి క్యాడర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## టీటీడీ ఆన్‌లైన్ అప్లికేషన్లకు ఆధార్ అనుసంధానం ద్వారా దళారీ వ్యవస్థ నియంత్రణ

**టీటీడీ ఈవో జె.శ్యామలరావు**

అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి, : శ్రీవారి భక్తులకు టీటీడీ అందిస్తున్న ఆన్లైన్ అప్లికేషన్ సేవలకు ఆధార్ ను లింక్ చేయడం ద్వారా పారదర్శకతతో పాటు దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు వీలవుతుందని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో శనివారం యుఐడిఎఐ (ఆధార్ సంస్థ) నుండి విచ్చేసిన అధికారులు, టిసిఎస్ జియో, టీటీడీ ఐటి విభాగంతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఇదివరకే టీటీడీ దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, శ్రీవారి సేవ తదితర సేవలను ఆన్లైన్ ద్వారా భక్తులు బుక్ చేసుకునేందుకు వీలు కల్పిస్తోందన్నారు. అయితే ఈ అప్లికేషన్ల ద్వారా కూడా దళారుల బెడద తప్పడం లేదని, వాటిని నియంత్రించడానికి ఆధార్ లింక్ చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటి అధికారులను ఈవో ఆదేశించారు. ఇందుకు సంబంధించి యుఐడిఎఐ అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఆధార్ ద్వారా యాత్రికుల యొక్క గుర్తింపు, పరిశీలన, బయోమెట్రిక్ వెరిఫికేషన్ ఎలా చేయాలి, ఆధార్ డూప్లికేషన్ ఎలా నిరోధించాలి తదితర అంశాలపై ఆయన చర్చించారు. అంతకుముందు యుఐడిఎఐ అధికారులు ఆధార్ ను ఏ విధంగా అప్లికేషన్ లకు లింక్ చేయవచ్చు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో యుఐడిఎఐ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి సంగీత, అధికారులు శ్రీ శ్రీనివాస్, శ్రీమతి రాజశ్రీ గోపాలకృష్ణ, శ్రీ అనుకూర చౌదరి, శ్రీ సంజీవ్ యాదవ్, టీటీడీ జేఈఓలు శ్రీ వీరబ్రహ్మం, శ్రీమతి గౌతమి, సివి అండ్ ఎస్ఓ శ్రీ నరసింహ కిషోర్, రవాణా విభాగం జనరల్ మేనేజర్ శ్రీ శేషారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కార్యసాధకుడు..

● ఇక అభివృద్ధి వైపు రాష్ట్రం పరుగులు పెట్టడం ఖాయం
● సినీ నటుడు సుమన్



తిరుచానూరు: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యసాధకుడు అని ప్రముఖ సినీ నటుడు సుమన్ కొనియాడారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతోంది. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించబోతున్నారు. గతంలో ఉద్యోగాలు లేకుండా యువత ఎన్నో ఇబ్బందులు పడ్డారు. సినీ పరిశ్రమలోని వారు కూడా పలు సమస్యలను ఎదుర్కొన్నారు. సబ్జెక్ట్ తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్కు మంచి శాఖలనే కేటాయించారు. ఉపముఖ్యమంత్రిగా ఆయన తన సత్తా చూపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో సినీ పరిశ్రమలో నెలకొన్న సమస్యలు సమసిపోతాయన్న నమ్మకం ఉంది. అలీ రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పడం ఆయన వ్యక్తిగతం. అయితే సినీ పరిశ్రమ నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికీ పదవులు దక్కుతాయని అనుకోవడం కరెక్ట్ కాదు. ప్రజా సేవ చేస్తే పదవులు వాటికవే వస్తాయి అని సుమన్ తెలిపారు.

## పదవులు వస్తాయి.. పోతాయి..
## కానీ కమిట్‌మెంట్ ముఖ్యం

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌కు ఘన సన్మానం
● సభలో బుద్దా వెంకన్న సంచలన వాఖ్యలు

విజయవాడ: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, చెన్నుపాటి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. రాజకీయాల్లో పదవులు వస్తాయి.. పోతాయి.. కానీ కమిట్మెంట్ చాలా ముఖ్యమని.. అటువంటి కమిట్మెంట్ ఉన్న నేత కేశినేని శివనాథ్ అని పేర్కొన్నారు. అవతల వారు వ్యక్తిగతంగా దూషించినా సమన్వయంతో ఉన్నారన్నారు. ఎప్పుడు వారి ఇంట్లో వాళ్లని ఒక్క మాట కూడా అనకుండా సంస్కారం చూపిన గొప్ప వ్యక్తి కేశినేని చిన్ని అని బుద్దా వెంకన్న కొనియాడారు. నేడు తిరుగులేని విజయంతో చిన్ని రికార్డు సృష్టించారని తెలిపారు. ఆయన చేసిన సర్వీసు ప్రజల్లోకి బాగా వెళ్లిందని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. కష్టం ఉందని కలిసిన ప్రతి వ్యక్తి కి చిన్ని అండగా నిలిచారన్నారు. ఆర్థికంగా, ఉద్యోగం, ఉపాధి, విద్యా పరంగా సేవలు అందించారన్నారు. కేశినేని చిన్ని ఇదే నియోజకవర్గం నుంచి ఎంపీగా హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. అందుకే తామంతా కలిసికట్టుగా పని చేస్తామని బుద్దా వెంకన్న తెలిపారు. పార్లమెంటు భవనంలో మూడోసారి ప్రమాణ స్వీకారం చేసే వరకూ తాను వెన్నంటే ఉంటానన్నారు. శ్రీరాముడికి ఆంజనేయుడు ఎలాగో.. సీఎం చంద్రబాబుకు తాను కూడా అంతేనని బుద్దా వెంకన్న తెలిపారు.

చంద్రబాబు సీఎంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో కేశినేని నాని ఎంపీగా ఎన్నికైన తరువాత చంద్రబాబుకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. అందువల్లే తామంతా ఆయన్ని వ్యతిరేకించాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు కేశినేని చిన్ని సారధ్యంలో మేమంతా పని చేస్తామని స్పష్టం చేశారు. కేశినేని శివనాథ్ చిన్ని మాకు నాయకత్వం వహిస్తారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో మేమంతా కేశినేని చిన్నితో కలిసి ప్రయాణం చేస్తామని వెల్లడించారు. ఆయనపై అనవసరంగా నోరు పారేసుకుంటే మా పోరాటం ఇక్కడ నుంచే మొదలు పెడతామని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

# కేఆర్‌పై కేసులు ఉపసంహరించాలి

● గత ప్రభుత్వం ఉద్యోగులను బలిపశువులు చేసింది ● ఇదేమని ప్రశ్నించినందుకే ప్రతీకార చర్యలు - అక్రమ కేసులు ● కేఆర్ని చంపేయాలన్న సజ్జలపై తక్షణ చర్యలు తీసుకోవాలి ● వైసిపి నేతల నుంచి ప్రమాదం పొంచి ఉన్నందున భద్రత కల్పించాలి ● విజయనగరం డివిజన్ బ్రాంచ్ అధ్యక్షురాలు అలికాన రాజేశ్వరి



శ్రీకాకుళం.... గత ప్రభుత్వంలో మా సంఘ అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణపై పెట్టిన కేసులలో ఇప్పటివరకు ఏ కేసులోనూ ఎటువంటి ఛార్జ్ షీట్ దాఖలు చేయబడలేదని, ఆతని పై ప్రభుత్వ పెద్దలు మోపిన కేసుల్లో ఎలాంటినిజం లేదని స్పష్టమవుతోందని కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ తెలిపింది. శ్రీకాకుళం కలెక్టర్ కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ కు ఈ విషయమై వినతి పత్రం అందజేసిన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పన్నులు సర్వీసెస్ అసోసియేషన్ విజయనగరం డివిజన్ బ్రాంచ్ అధ్యక్షురాలు అలికాన రాజేశ్వరి, కార్యదర్శి టి నిరంజన్ లు మీడియాతో మాట్లాడారు గత సర్కారు ఉద్దేశ పూర్వకంగానే కేఆర్పై అనేక కుట్రలు చేసిందని రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎలాంటి కారణాలు చూపకుండా ఉద్యోగులకు బాసటగా నిలిచినందుకే కేఆర్పై కేసులు నమోదు చేసిందని తేటతెల్లమైందన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత ప్రభుత్వం ఉద్యోగులపైనా, సంఘాల నేతలపైనా జరిపిన దాష్టికాలపై ప్రస్తుత ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించవలసింది కోరుతున్నామన్నారు. గత సర్కారు ఉద్యోగులను వేధించడం, ఇతర భత్యాల విషయంలోనూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ,ఉద్యోగులకు సంబంధించిన వివాదాస్పద సమస్యలను క్రమబద్ధీకరించడంపై అప్పటి ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని . గవర్నర్కు విన్నవించడంపై గత సర్కారు పెద్దలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేఆర్పై కేసుల మాటున వేధింపులు ఆరంభించారన్నారు. చివరాఖరికి ఆతను పనిచేయని కార్యాలయంలోనూ అవకతవకలకు బాధ్యుదుని చేసిందంటే , గత ప్రభుత్వం ప్రతీకార ధోరణిలో వ్యవహరించిందనటాని తప్పుదు, కల్తీ క్రిమినల్ కేసులకు పరాకాష్ఠగా చెప్పుకోవచ్చని అన్నారు. కేఆర్ కు సజ్జల చంపేయమని బెదిరించిన విషయాన్నిపరిగణలోనికి తీసుకుని కేఆర్ కి 2 ప్లస్ 2 భద్రత కల్పించాలన్నది మా డిమాండ్ అని వివరించారు. ఉద్యోగుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న కేఆర్ సూర్యనారాయణని ఇబ్బందులకు గురిచేస్తూ 2023 మే నెలలో ఎఫ్ఐఆర్లు దాఖలు చేయడంతో అతని కుటుంబ సభ్యులను సైతం అత్యంత అమానవీయంగా వేటాడి తీవ్రంగా వేధించిందని మండిపడ్డారు రాజేశ్వరి. ఈ క్రమంలోనే దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేస్తే.... కేఆర్ పరార్ అంటూ సొంత మీడియాలో గత ప్రభుత్వ పెద్దలు ప్రచారం చేసి మానసికంగా హింసించారన్నారు. చివరకి న్యాయస్థానం నుంచి ఆదేశాలు వచ్చినా వాటిని బేఖాతరు చేసి అరెస్టుకు ప్రయత్నించారని, అయితే ఎన్నికల నిబంధనలు రావటంతో వారి పప్పులుడకలేదని వ్యాఖ్యానించారు. కే ఆర్ పై అక్రమంగా కేసులు బనాయించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి, సజ్జల రామకృష్ణా రెడ్డి, మాజీ సీఎస్ జవహర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అని ఆమె డిమాండ్ చేసారు.తిరిగి తమదే అధికారం.. అంతు తేలుస్తామంటూ బెదిరింపులకు దిగిన గత పాలకులు ప్రజా న్యాయస్థానంలో విపక్షహోదా కూడా అందుకోని పరిస్థితికి దిగజారిపోవాల్సి వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వ దమనకాండపై దృష్టి సారించిన సిఎం చంద్రబాబు నాయుడు, తమ అధ్యక్షులు కేఆర్పై జరిపిన ఉద్దేశపూర్వక దాడిపైనా విచారణ జరిపి న్యాయం చేయాలని, కేఆర్పై ఇప్పటి వరకు నమోదు చేసిన కేసులు, ఎఫ్ఐఆర్లని ఉపసంహరించేందుకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్కు అందించిన వినతి పత్రంలో కోరినట్టు రాజేశ్వరి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 1 to 5/PA to EE/NLG/2024-25, తేది: 26-06-2024
పనుల సంఖ్య: 5 మొత్తం అంచనా వ్యయం విలువ: రూ. 35.08 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 28-06-2024న మ॥ 3.30 గం॥ల నుండి 02-07-2024న సా॥ 3.30 గం॥ల వరకు. సాంకేతిక బిడ్ ప్రారంభ తేది: 02-07-2024న సా॥ 4.00 గం॥లకు. ధర బిడ్ ప్రారంభ తేది: 02-07-2024న సా॥ 5.00 గం॥లకు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ర&భ) జిల్లా కార్యాలయం, నల్లగొండ
DIPR.RO.No.201-DP/CL/Advt/1/2024-25, Dt : 29-06-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
మల్కాజిగిరి సర్కిల్-28
కొటేషన్ నోటీసు నిట్ నెం. 01/EE-28/MKJ/SBZ/GHMC/2024-25, తేది: 28-06-2024
పని పేరు: హెచ్చరిక బోర్డులు, రేడియం రిబ్బన్లు, ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయడం, బారికేడింగ్ స్టాండ్ సక్రమంగా మడతపెట్టే ఏర్పాటు. పరిమాణం: ఈహ్. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 29-06-2024 మ॥ 12.30 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ముగింపు తేది మరియు సమయం: 01-07-2024 మ॥ 12.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
DIPR.RO.No.1285-PP/CL/Advt/1/2024-25 , Dt : 29-06-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE డివిజన్ - 29, సికింద్రాబాద్, GHMC
'ఈ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
నిట్ నెం.11/EE-Div.29/SBZ/GHMC/2024-25, తేది: 29-06-2024
పని పేరు: వార్డు- 144, మెట్టుగూడ, & 146, బౌద్ధనగర్‌లోని బోనాలు-2024 దృష్ట్యా వివిధ దేవాలయాలకు మరమ్మతులు మరియు CRS తాపీపని గోడ నిర్మాణం, సర్కిల్-29, సికింద్రాబాద్, SBZ, GHMCలో SS ఫ్లోరింగ్, CC ప్యాచ్‌లు మరియు స్టోన్ డస్ట్ అందించడం. అంచనా వ్యయం రూ. లక్షలలో : 11.30 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం : 01-07-2024 మ॥ 2.00 గం॥ల నుండి 04-07-2024 మ॥ 2.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్, సెల్ నెం: 9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-20, సికింద్రాబాద్, GHMC
DIPR.RO.No.1309-PP/CL/Advt/1/2024-25 , Dt : 29-06-2024

సూర్య
హైదరాబాద్
ఆదివారం
30 జూన్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం క్షమా గుణం.జీవకోటిలో మానవునికి వున్న గొప్ప లక్షణం క్షమా గుణం కలిగి ఉండటం వల్ల మానసిక ఆరోగ్యానికి మనోశాంతికి ఉపయోగపడుతుంది. ప్రతి సంవత్సరం 26జూన్ రోజున అమెరికాలో క్షమాపణ దినోత్సవం జరుపుకుంటారు. క్రిస్టియన్ ఎంబసీ అంబాసిడర్స్ 1994 సం" నుండి జరపడం ప్రారంభించారు.ఇతర వ్యక్తుల పట్ల మనకున్న కోపం' పగ 'ఆగ్రహం కక్షలు గతములో చేసిన తప్పులను క్షమించడం మీధ అవగాహన చైతన్యంకలిగించే కార్యక్రమాలు చేపడుతారు. కోపం వల్ల మానసిక ఆరోగ్య మీద కలిగే ప్రభావం పర్యవసానం గురించి

## క్షమాగుణం మనోశాంతికి వరం

అవగాహన కలిగించడం ద్వారా క్షమా గుణం ప్రాధాన్యతను సమాజములో విస్తరించడం జరుగుతుంది. క్షమగుణం పైసమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన చైతన్యం కలిగిస్తారు. క్షమా గుణం ప్రతికూల భావాల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి రక్షణ కవచంగా సహాయపడుతుంది. క్షమాపణ మీకు అన్యాయం చేసిన వారి పట్ల కోపం పగ చెడు ఆలోచనను విడిచిపెట్టెట్లు చేస్తుంది. అవతలి వ్యక్తిని క్షమిచడం కాదుమిమ్మల్నివెనకకునెట్టేవేసే ప్రతికూల భావోద్వేగాల నుండి మిమ్మల్ని మీరు విడుదల చేసుకోవడం అని ప్రముఖ సైక్రయాటిస్ట్ ల అభిప్రాయం. క్షమాపణ ఇతరుల పట్ల అవగాహన తాదాత్మ్యకతను పెంపొందించుకోవడానికి సంకేతంలాగ పనిచేస్తుంది. మనిషిలో అంతర్గత శాంతి స్థాపనకు మానసిక ప్రశాంతత స్థిరత్వానికి సహాయ పడుతుంది. మానవునికి కోపం ఆగ్రహం ఏర్పడితే దీర్ఘకాలిక మానసిక ఒత్తిడికి దారితీస్తుంది. తలనొప్పి కండరాల ఒత్తిడి ఏకాగ్రత కుబంగంకలుగుతుందిక్షమాపణ మనకు హాని కలిగించే ప్రతికూల భావోద్వేగాల నుండి రక్షిస్తుంది. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. క్షమాపణ కోపం' ఆగ్రహం 'చెడు ఆలోచనను తగించుకోవడనికి మానసిక స్థితినిమెరుగుపరుచుకోవడనికి పాజిటివ్ ఆలోచనలు పెంపొందిస్తుంది. మెరుగైన ప్రజా సంబంధాలకు క్షమాపణ వారధిగా నిలుస్తుంది. మనం తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనప్పుడు నిద్రపోవడం కష్టం. క్షమాపణ మన మనసును మరియు శరీరాన్ని శాంత పరచడానికి ఉపయోగ పడి విశ్రాంతి 'మనోశాంతి మన వశమౌతుంది .నిద్ర వ్యవస్థను మెరుగు పరుస్తుంది. మనం జీవితంలో ఎవరినైనా క్షమిస్తే మనలో కలిగే ప్రతికూల భావాలను భావోద్వే గాలను అదుపులో ఉంచుకునే అవకాశాలు మెరుగు పడతాయి. పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. సానుకూల అంశాల పై దృష్టి పెట్టే అవకాశం కలుగు తుంది. మనలో శక్తి సామర్థ్యాలు పెరిగి ఉత్సాదక సామర్థ్యం పెరిగి జీవన ప్రమాణాలు పెరుగుతాయి. సంకల్ప బలం' ఆనందం 'సంతోషం ' సంతృప్తి కలుగుతుంది. పరిశ్రమల్లో సేవా రంగాల్లో పనిచేసే ఉద్యోగ సిబ్బంది చేసిన పొరపాట్లను సవరించడం నూతన ప్రణాళికలను అమలు చేయడంలో జరిగే తప్పి దాలను గుర్తిస్తూ క్షమించడం వల్ల యాజమాన్యం సిబ్బంది మధ్య సత్ సంబంధాలు ఏర్పడతాయి. మెరుగైన యాజమాన్య సంబంధాల వల్ల ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుంది. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న వ్యక్తులు ఇతర వ్యక్తు లతో ఆరోగ్యకరమైన సంబంధాలు పెంపొందించు కోవడానికి దోహదపడుతుంది. పరస్పర విశ్వాసం 'నమ్మకం పునర్నిర్మించ చేయవచ్చు. అవగాహన ఆత్మీ యత పెరుగుతుంది. క్షమా గుణం కలిగి ఉండటం వల్ల మానసిక ఒత్తిడి నుంచి బయట పడతారు. వ్యక్తిత్వ వికాసం కలిగి వ్యక్తి సంపూర్ణ మూర్తి వత్వాన్ని కలిగి వుంటాడు. స్వయం రక్షణ ' స్వయం కరుణ' దయ పైదృష్టి పెట్టడం వల్ల వ్యక్తుల ఆత్మగౌరవం పెరిగి సామాజిక మానవీయ విలువలు ఇనుమడిస్తాయి. సమాజంలో హింసాత్మక ధోరణులు తగ్గుతాయి.హింసా రహిత సమాజాన్ని స్థాపించవచ్చును.సమాజంలో శాంతి 'సహనం ' సామరస్యం' సంఘీభావం' పరస్పర సహకారం సమరసత ఏర్పడి మెరుగైన సమాజ నిర్మాణం సిద్ధిస్తుంది.

# మీడియా స్వేచ్ఛకు ప్రతీక అస్సాంజే

● తన అగ్ర రాజ్యహోదా కోసం ఏ దేశాన్ని అయినా తేలిగ్గా బలి ● జపాన్ పై అణుబాంబును ప్రయోగించి మానవ మారణ హోమాం ● జాతివివక్షతలను పాటించటంలో అమెరికాదే అగ్రస్థానం ● డ్రగ్స్ కు బానిసలుగా స్కూల్ పిల్లలు సైతం మారుతున్న వైనం ● గన్ కల్చర్ ఎక్కువై.టీచర్లపై, తోటి విద్యార్థులపై ఏదేచ్ఛగా కాల్పులు



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

మొదటి నుండి అమెరికా గొప్ప ప్రజాస్వామిక దేశం.శాస్త్ర,సాంకేతిక రంగాల్లో అన్ని దేశాలకంటే ముందంజలో ఉన్నది. ఆర్థిక అభివృద్ధిలో ప్రథమ స్థానం. అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక విధానాల తలరాతను మార్చి వేయగలదు. ఇలా అనేక విషయాల్లో అమెరికా ముందు ఉండటంతో అగ్ర రాజ్యంగా గుర్తింపు పొందింది.ఇలా అనే విశేషణాలతో అమెరికాను పాశ్చాత్య దేశాలతో పాటు ప్రపంచం అంతటా గౌరవాన్ని పొందింది. అదే సమయంలో... అమెరికా అంత స్వార్థపరమైన దేశం మరొకటి లేదు. తన అగ్ర రాజ్యహోదా కోసం ఏ దేశాన్నైనా తేలిగ్గా బలిపెట్ట గలదు.పచ్చటి భూముల్ని మరుభూములుగా మార్చగలదు. జపాన్ పై అణుబాంబును ప్రయోగించి మానవ మారణ హోమాన్ని సృష్టించింది. తాను తప్ప ఏదేశమూ పచ్చగా,శాంతియుతంగా ఉండటాన్ని సహించలేదు.ఇరుగు పొరుగు దేశాలు సఖ్యతగా ఉంటే చూడలేదు. తన ఆధిపత్యంకోసం ఇరుదేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తుంది. ఇరుదేశాలకు మారణాయుధాలను అమ్ముకొని లాభాలు గడిస్తుంది.తన దేశంలో సహజ వనరులను భవిష్యత్ తరాలకు భద్రంగా దాచుకుంటుంది.ఇతర దేశాల వనరులను తన బలంతో తన్నుకొని తన దేశ అవసరాలకు వాడుకుంటుంది. పేరుకోసం మానవ హక్కుల గురించి మాట్లాడుతుంది. నల్లజాతివారిని (నీగ్రోలను)సహించదు. జాతివివక్షతలను పాటించటంలో అమెరికాదే అగ్రస్థానం. అమెరికాలో స్కూల్ పిల్లలు సైతం డ్రగ్స్ కు బానిసలు. గన్ కల్చర్ ఎక్కువ.టీచర్లపై, తోటి విద్యార్థులపై ఏదేచ్ఛగా కాల్పులు జరుపుతారు.ఎన్ని కఠిన చట్టాలున్నా అమెరికాలో క్రైమ్ రేటు కూడా ఎక్కువే.హత్యలు, దొంగతనం, దోపిడీలు, మానభంగాలు మామూలే.ఇలాంటి అనేక విమర్శలను కూడా సమకాలీన ప్రపంచంలో అమెరికా ఎదుర్కొంటుంది.ఇలాంటి అమెరికాలో అగ్ర రాజ్య ముసుగులో దాగివున్న నయవంచన, దుర్మార్గాలను సాక్షాధారంగా బయటపెట్టిన ఆస్ట్రేలియాకు చెందిన వికీలీక్స్ సంస్థ స్థాపకుడు, జూలియన్ అసాంజే పై 'గూఢచర్యం' ఆరోపణలతో పద్నాలుగు సంవత్సరాలు నిర్బంధించింది. నానా అగచాట్లకు గురి చేసింది.వివరకు ఆయన విడుదలకోసం అమెరికా ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందంలో భాగంగా ఆయన మీద మోపబడిన నేరాన్ని అసాంజే అంగీకరించాడు. ఈ నేరానికి ఐదేళ్ల జైలు శిక్షను విధించారు.అయితే అసాంజే బ్రిటన్లో ఇప్పటికే అంతకంటే ఎక్కువ కాలం జైల్లో శిక్ష అనుభవించినందున శిక్షా కాలం పూర్తయినట్లు భావించి ఆయనను విడుదల చేశారు. వెంటనే ఆయన తన మాతృదేశం ఆస్ట్రేలియాకు ప్రయాణమై క్షేమంగా చేరుకున్నాడు.అక్కడ ప్రజల నుండి ప్రజాస్వామికవాదుల నుండి ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి కూడా ఘన స్వాగతం లభించింది. ఇరాక్ లోఅమెరికా దారుణాలను అసాంజే నేతృత్వంలోని వికీలీక్స్ బయటపెట్టింది. ఇరాక్ లో అణు ఆయిధాలు,రసాయన ఆయుధాలు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేసింది. ప్రపంచాన్ని నమ్మించింది. అన్యాయంగా సద్దాం హుస్సేన్ ను ఉరితీసింది. అలాగే ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్లో అమెరికా దుచ్చర్యలను బయట పెట్టింది.ప్రపంచం ముదు అమెరికాను ఒక దోషిగా నిలబెట్టడమే అసాంజే చేసిన నేరం. అమెరికాలాంటి దేశంలో కట్టుదిట్టమైన రక్షణ వలయాన్ని దాటి అనేక ప్రభుత్వ రహస్య పత్రాలను, అధికారిక డాక్యుమెంట్లను సంపాదించిన సాహసోపేతమైన జర్నలిస్ట్ అసాంజే. ఒక ఇన్వెస్టిగేటీవ్ జర్నలిస్టుగా ప్రభుత్వం యొక్క దమన నీతిని ఎండగట్టడం ఆయన వృత్తి ధర్మం. చెల్సియా మానింగ్ అనేక అమెరికా మిలిటరీ అధికారిణి ద్వారా అస్సాంజే రహస్య పత్రాలు సేకరించాడు. ఈ అంశం బయట పడిన తరువాత ఆమె మీద ప్రభుత్వం వివిధ కేసులు మోపింది. సుమారు 35 సంవత్సరాల జైలు శిక్ష ,జరిమానా కూడా విధించారు.కానీ ఆనాటి అమెరికా అధ్యక్షుడిగా బరాక్ ఒబామా ఆ శిక్షాకాలాన్ని ఏడు సంవత్సరాలకు తగ్గించాడు. దానితో 2017లో ఆమె జైలు నుంచి విడుదలైంది. ఆ తరువాత ఏడాది పాటు జైలు శిక్ష, జరిమాన చెల్లించటానికి సిద్ధపడింది. ఆమె అసాంజేకు వ్యతిరేకంగా ఏలాంటి సాక్ష్యం ఇవ్వలేదు. జర్నలిస్టుగా ఒక ప్రభుత్వ నేరపూరిత చర్యను ప్రజలకు తెలపడం అసాంజే భాధ్యత.అందుకు తగిన సాక్షాధారులను సేకరించి ప్రపంచానికి ఇంటర్నెట్ ద్వారా వీకీలీక్స్ సాధనంగా ప్రపంచానికి తెలిపాడు. దానికి అమెరికా ప్రభుత్వం అతనిపై కక్షకట్టింది. ఇప్పటికే ప్రపంచంలో అనేక మంది జర్నలిస్టులు పలు దేశాల్లో ప్రభుత్వ లోపాలను సంచలనాత్మక అంశాలుగా బయట పెట్టి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందారు.జర్నలిస్టులు వివిధ మార్గాల్లో వారికి కావాల్సిన సమాచారం సేకరించటం వారి వృత్తి ధర్మం. వారికి సహకరించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు ఎరికీ,ఎప్పటికీ చెప్పకుండా గోప్యత పాటించటం కూడా వారి వృత్తి ధర్మంలో భాగమే. అసాంజేను విడుదల చేయాలి. జర్నలిజం వృత్తిని గౌరవించాలి.మీడియా స్వేచ్ఛను కాపాడాలీ అంటూ ఐరోపాతో సహ అనేక దేశాలు,స్వచ్ఛంద సంస్థల నుంచి అమెరికా ప్రభుత్వం పై నానాటికీ ఒత్తిడి పెరుగుతూ వచ్చింది.ఆ ఒత్తిడి మేరకు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా అసాంజేతో రాజీ పడవలసి వచ్చింది. అసాంజే ప్రస్తావన వచ్చినపుడల్లా అమెరికా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడిందా? అని భావి తరాలు తెలుసుకొనేందుకు ఈ ఉదంతం తోడ్పడింది. పైగా రహస్య పత్రాలను ముద్రించినందు వల్ల లేదా ఇంటర్నెట్ ద్వారా అందుబాటులో ఉంచినందువల్ల జరిగిన నష్టం ఏమిటో రుజువు చేసేందుకు అమెరికా వద్ద ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు.అందుకే కేసును విచారించిన న్యాయమూర్తి కూడా అదే అభిప్రాయం తన తీర్పులో చెప్పాడు. అలాగే అసాంజే భార్య స్టెల్లా యావత్ తన భర్త కేసుకు సంబంధించిన వివరాలను సమాచార స్వేచ్ఛ హక్కు చట్టం కింద అమెరికా నుంచి సంపాదించి లోకానికి వెల్లడించాల్సిందిగా తోటి జర్నలిస్టులకు విజ్ఞప్తి చేసింది. కేసు నడిచినంత కాలం భర్తకు అండగా నిలిచిన ధీరవనితగా ఆమె చరిత్రకెక్కింది.అమెనుఅందరూ అభినందిస్తున్నారు.అమెరికా ప్రభుత్వం ఈ కేసుతో జర్నలిజాన్ని ఒక నేరంగా మార్చింది. వార్తల సేకరణ, ప్రచురణను నేరంగా పరిగణించింది.తోటి జర్నలిస్టులు వాస్తవాన్ని గ్రహించి కేసు తీరుతెన్నులను బహిర్గత పరచాలని అసాంజే భార్య స్టెల్లా యావత్ విజ్ఞప్తి చేసింది. అసాంజే ఉదంతంతో పరిశోధనాత్మక జర్నలిజం ఇక ముందు కూడా ఆగదు,తమ పాలకుల దుర్మార్గాలను వెల్లడించాలని చిత్తశుద్ధితో పనిచేసే జర్నలిస్టులకు ఈ ఉదంతం ఓ ధైర్యన్ని ఇచ్చింది.ఇక ముందు ఈ స్ఫూర్తి కొనసాగుతుంది.మీడియా స్వేచ్ఛ దేశద్రోహం కాదు.ప్రజల పక్షాన నిలవటమే జర్నలిజం వృత్తి ధర్మం.ప్రతి ఒక్క జర్నలిస్టుకూ అసాంజే ఒక రోల్ మోడల్. నియంతృత్వ ప్రభుత్వాలకు ఓ హెచ్చరిక కూడా.మన దేశంలో కూడా అనేక పేరు మోసిన పత్రికలు,ప్రఖ్యాత మీడియా సంస్థలు (ఛానళ్ళు) కార్పోరేట్లు అదానీ, అంబానీ చేతుల్లోకి వెళ్ళిపోయాయి.అవి స్వలాభం కోసం అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు బాకా కొడుతున్నాయి.నిజమైన ప్రజా సమస్యలను చర్చకు పెట్టడం లేదు. గత పదేళ్ళుగా మన ప్రధాన మీడియా కట్టు బానిసలుగా కేంద్రప్రభుత్వానికి ఊడిగంచేసి ప్రపంచ దృష్టిలో అబాసు పాలైంది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'గోదీ' మీడియా చెప్పిన కల్పిత సర్వే ఫలితాలు,జోస్యాలు, తిరగబడ్డాయి.వారు అధికార పార్టీ నేతను(మోదీని) ఇంటర్వ్యూ చేసిన విధానం,వారు అడిగిన ప్రశ్నలు,పొగడ్తలు ప్రపంచం ముందు అప్రతిష్టను మూటకట్టుకున్నాయి.ఇప్పుడు మనదేశంలో గోదీ మీడియాను నమ్మే నాధుడు కరువ్యాడు.ఆ ఛానళ్ళ ఊదరగొట్టే చర్చలను, అరుపులను, కేకలను వినేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ధృవ్ రాఠీ,రవీష్ కుమార్ లాంటి ఇండిపెండెంట్ యూట్యూబర్లకు గిరాకీ పెరిగింది.వారి వీడియోలకు అమాంతం లక్షల్లో అనూహ్యంగా వ్యూవర్స్ పెరిగారు.వారు ప్రజాస్వామ్యంలో సామాన్య ప్రజల గొంతుకను వినిపిస్తున్నారు. మన తెలుగులో ప్రొఫెసర్. నాగేశ్వర్, వీక్షణం వేణుగోపాల్, డా. ప్రసాద మూర్తి మహిళా జర్నలిస్టులు వనజ,తులసీచెందూ మొదలైన యూట్యూబర్లకు వీక్షకుల ఆధరణ క్రమంగా పెరుగుతుంది. పేరుమోసిన పెద్ద పత్రికలు ఏదో పార్టీతో జతకట్టడంతో నిష్పాక్షిక వార్తలను చేరవేసే చిన్న పత్రికలకు ప్రజలలో ఆధరణ పెరుగుతుంది.

# రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం

● ఎన్నోసార్లు తన మనస్సులోని మాటలను బలంగా చెప్పిన యువనేత ● తనని ఎంత అవమానించినా రాజీలేని పోరాటమే అతని మార్గం ● భారత్ జోడోయాత్ర తో దేశప్రజలను కాంగ్రెస్ భవిష్యత్ ను నిర్దేశించిన నేత ● కాంగ్రెస్ లౌకికవాదపు దేశభక్తిని చాటేలా మారాల్సిన సమయం ఇదే ● మన భారతం ప్రపంచానికి మార్గనిర్దేశనం చేస్తూ విశ్వ గురువుగా ఎదగాలి



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

"మీరు దేశంలో ద్వేషాన్ని వ్యాప్తి చేయాలనుకుంటున్నారు.నన్ను పప్పు అని అవమానిస్తున్నారు.అయినా సరే కొన్ని దశాబ్దాలుగా ఈ దేశ ప్రజలకోసమే బ్రతికి ప్రాణాలు కోల్పోయిన కుటుంబం నుంచి వచ్చిన వాడిగా నేను కూడా ఈ దేశ ప్రజల అందమైన భవిష్యత్ కోసమే రాజీలేని పోరాటం చేస్తా. గాంధీజీ అన్నట్లు ప్రేమ,సత్యాలపై ద్వేషం ఏనాడు గెలవలేదు. నేను ఈ దేశాన్ని ప్రేమిస్తూనే వుంటాను."అంటూ ఎన్నోసార్లు లోక్ సభ సాక్షిగా తన మనస్సులోని మాటలను బలంగా చెప్పిన రాహుల్ గాంధీ 18 వ లోక్ సభ లో ప్రతిపక్షనేతగా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం.ఓ ప్రక్క దశాబ్ద కాలంగా నరేంద్రమోడీ మానియా తాలూకు గాలులు ఏకచక్రాధిపత్యంగా దేశం మొత్తం వీస్తున్న తరుణంలో రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడోయాత్ర దేశప్రజలతో పాటు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ ను బలంగానే ప్రభావితం చేసిందని అనడానికి 18 వ లోక్ సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. 16,17 లోక్ సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ మనుగడనే ప్రశ్నించాయి.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా చెప్పుకునే వారికి కనీసం ప్రతిపక్ష పాత్ర లేకపోవడం పట్ల ఏమిటీ ఈ పరిస్థితి అంటూ కొంత మేధావి వర్గం ఆందోళన చెందింది.2019 వరకు కాంగ్రెస్ అధ్యక్షుడు గా కొనసాగిన రాహుల్ సమర్థ నాయకత్వం పై మరియు పార్టీ మనుగడ పై దేశప్రజల తీరు మరియు తీర్పు వల్ల పార్టీ తో పాటు రాహుల్ గాంధీ అంతర్గత మార్పుల్లో కూడా ప్రభావితం చేసింది.నూతనత్వంతో కూడిన నవ యువ భారతానికి పాత టానిక్ వృద్ధ రాజకీయాలు పనిచేయవని నేటి యువతరం గుండెల్లో కాంగ్రెస్ లౌకికవాదపు దేశభక్తిని చాటేలా మారాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ అధిష్టానం తో పాటు సోనియాగాంధీ నమ్మాల్సివచ్చింది. 2019 ఎన్నికల ఫలితాలకు నైతిక బాధ్యత గా రాహుల్ అధ్యక్షుడు గా రాజీనామా చేసి ప్రజా సమస్యలపై ప్రజాజీవితంలోకి బిజెపి వారు తరుచుగా అంటున్నట్లు ఓ యువరాజులా కాకుండా పార్టీ సామాన్య కార్యకర్తగా,సగటు సాధారణ భారతీయుడిగా దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశాడు.కుల,మత,ప్రాంత, సంస్కృతులకు అతీతంగా రాహుల్ ఆశయానికి,ఆచరణకి ప్రజల నుంచే కాక మేధావి వర్గం నుంచి కూడా మద్దతు పెరుగుతూ వచ్చింది.మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన రాహుల్ రాజకీయ ప్రయాణం ఆటుపోట్లు ఎదురైనా ఓ సత్సంకల్పంతో ముందుకే సాగుతోంది.నేడు ప్రతిపక్ష నేతగా బాధ్యత అందించింది. ఇక 2024 మన సార్వత్రిక ఎన్నికల ప్రచారం తీరు,ప్రభావం యావత్ దేశం తో పాటు ప్రపంచాన్ని ఆకర్షించింది.140 కోట్ల జనాభాతో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఈ ఎన్నికల సంగ్రామం దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు దిక్సూచిగా ఎగ్జిట్ పోల్స్ సైతం ఊహించని అసాధారణ ఫలితాలు వచ్చాయి.ఈ దేశ ప్రజలు తమ ఓటు హక్కుతో చాలా తెలివిగా మరియు లౌక్యంతో సంకీర్ణ ప్రభుత్వం లో నరేంద్రమోడీ కి మూడవసారి ప్రధానమంత్రిగా అవకాశం ఇస్తూనే రాహుల్ గాంధీ కి ప్రతిపక్ష నేతగా అవకాశం ఇచ్చారు.ఈ ఇద్దరూ కలిసి అభివృద్ధి భారతం కోసం అహర్నిశలు శ్రమించాలనే బృహత్తర బాధ్యత ను వారికి అప్పగించారు.దార్శనికతతో కూడిన దేశ ప్రజల భవిష్యత్తు కోసం , లౌకికవాదపు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేమంతా మీ వెంటే వుంటామని మోదీకి, రాహుల్ కి అర్థమయ్యేలా బ్యాలెట్ బాక్సులో వివరంగా తెలియజేశారు. పోటీచేసిన రెండు లోక్ సభ స్థానాల్లో ప్రజలు రాహుల్ ను గెలిపించారు.ఐదు సార్లు ఎంపీ గా గెలిచిన రాహుల్ ప్రస్తుతం రాయ్ బరేలీ నుంచే ఈ దేశప్రజల వాణిని వినిపించబోతున్నాడు."ప్రభుత్వం ఇచ్చిన ఇంట్లో నుంచి నన్ను బయటకు పంపిస్తున్నారు.కానీ నా దేశ ప్రజల గుండెల్లో నా స్థానం నుంచి కాదు"అంటూ రాజకీయ ప్రయాణపు అడుగులు వేసిన రాహుల్ "మా దేశభక్తి ప్రదర్శనకు ఎవ్వరీ పేటెంట్ మాకు అక్కర్లేదు అంటూ విమర్శకులకు సమాధానం ఇస్తూనే భారత రాజ్యాంగ ప్రతితో ప్రచారం చేశాడు.రాజ్యాంగం సాక్షిగా 18 వ లోక్ సభ లో ప్రమాణం చేశాడు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఎన్నో సాధించాం.ఎంతో దూరం ప్రయాణించాం.కానీ ఇంకా సుదూర ప్రయాణం మిగిలే వుంది.మన శాస్త్రవేత్తలు,ఇంజనీర్ల కృషితో చంద్రయాన్-3, ఆదిత్య ఎల్ 1 వంటి విజయాలతో మన జాతీయ జెండా మనందరికీ గర్వంగా మన గుండెలపై ఎగురుతుంది.ఇదే స్ఫూర్తితో రాజకీయాలకతీతంగా, పార్టీ ల సిద్ధాంతరాద్ధాంతాల అధిపత్య పోరును ప్రక్కన పెట్టి కేవలం దేశపు అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ పోటాపోటీ బాధ్యతతో మనమిచ్చిన అధికార పనితనం ఉపయోగించుకోని కనీసం 2047 నాటికైనా ఈ దేశం నుంచి ఆకలి చావులు అంతమై అందరికీ సమానత్వం, స్వేచ్ఛ తో కూడిన చదువులు మరియు ఉద్యోగాలు అందుతాయని, ఆడపిల్లలపై సంప్రదాయపు అనాగరిక ఆంక్షలు మాయమై, లింగభేదం లేకుండా అంతరిక్షంలో సైతం సత్తా చాటాలని ఆశిస్తున్నాను. గాంధీజీ, ఠాగూర్, వివేకానంద, అంబేద్కర్ మరియు అబ్దుల్ కలాం వంటి మహానుభావుల కలలు నెరవేరాలని అభివృద్ధి భారతం ప్రపంచానికి మార్గనిర్దేశనం చేస్తూ విశ్వ గురువుగా ఎదగాలని ఆశిద్దాం .మనమంతా బాధ్యతతో మెలగాలని గుర్తిద్దాం.

# పవన్ కళ్యాణ్‌పై గురుతర బాధ్యత !

● పోటీ చేసిన అన్నిస్థానాలలో జనసేన గెలుపు ● ఏపీ రాజకీ యాలలో సరికొత్త పంథా ఆరంభం ● మూడు పార్టీల కూటమి ఏర్పాటులో జనసేనానికి ప్రధాన భూమిక ● ఇకనుంచి రాష్ట్ర ప్రయోజనాల కొరకు ప్రధానిని సంప్రదించాలి ● ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్టు పవన్ మామూలు వ్యక్తి కాదు తుఫాన్ కావాలి



**క్రైలసాని శివప్రసాద్**
**9440203999**

(నిన్నటి సంచిక తరువాయి)

అదేసమయంలో పవన్ కళ్యాణ్ కేంద్రంలోని యన్.డి.ఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపి యన్.డి.ఏ లో భాగస్వామిగా మారారు.అప్పటి నుంచి నరేంద్రమోడీ, అమిత్షా,జె.పి.నడ్డా లాంటి బిజెపి అగ్రనేతలతో పవన్ కళ్యాణ్ సత్సంబంధాలు నడుపుతున్నారు. యన్.డి.ఏ లో భాగస్వామి అయినా విభజన హామీలపై మాత్రం ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం దురదృష్టకరం. ఈ విషయం పై కొన్ని సందర్భాలలో స్వయంగా స్పందించిన పవన్ కళ్యాణ్ నేను అధికారంలో లేనని, నన్ను ప్రజలు గెలిపించలేదని, ఇప్పుడైనా ఒక్క ఛాన్స్ ఇవ్వండని రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో ప్రజలు ఏకీభవించి కూటమికి ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు గొప్ప విజయం అందించారు.ప్రజల ఆశలకు అనుగుణంగా మరియు ప్రధాని నరేంద్ర మోడీతో ఉన్న సన్నిహిత సంబంధాల దృష్ట్యా ఈ పర్యాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టప్రకారం రావలసిన అంశాలన్నింటినీ కచ్చితంగా సాధించవలసిన ఆవశ్యకత పవన్ కళ్యాణ్ కు అధికంగా ఏర్పడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయిన తరువాత ఆదాయవనరులన్నీ తెలంగాణాలో ఉండిపోయాయి.ఆదాయవనరులు మరియు రాజధాని లేక నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కట్టు బట్టలతో నడిరోడ్డుపై నిలబడినట్లయింది. ప్రపంచంలో ఏ రాష్ట్రానికి ఇటువంటి దుస్థితి వచ్చి ఉండదు. అశాస్త్రీయ పద్ధతిలో జరిగిన రాష్ట్ర విభజన వలన కోపంతో రగిలిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను శాంత పరచేందుకు అప్పటి యు.పి.ఏ ప్రభుత్వం ప్రత్యేక హోదా కల్పించడంతో పాటూ పునర్విభజన చట్టం రూపొందించి ఆ చట్టంలో రాష్ట్రానికి అనేక హామీలు ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రజలు అయిష్టంగానే రాష్ట్ర విభజనకు ఒప్పుకున్నారు. అయినా గత పది సంవత్సరాలుగా ప్రత్యేక హోదాతో పాటూ విభజనచట్టంలోని ప్రధాన హామీలన్నీ పేపర్లకే పరిమితమయ్యి ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం ఉన్న పరిస్తితులలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి చెందాలంటే సంజీవని లాంటి ప్రత్యేక హోదా,విభజన చట్టంలోని హామీలే దిక్కు.ప్రత్యేక హోదా ఇవ్వలేని పక్షంలో కేంద్రం నుండి భారీ ప్యాకేజీ,హోదావలన రాష్ట్రానికి వచ్చే రాయితీలు,విభజన చట్టంలో పొందు పరచిన రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టుకు,ప్రాజెక్టు నిర్వాసితులకు సంపూర్ణ నిధులు,రైల్వే జోన్,కడపలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన,వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు,విశాఖపట్నం నుంచి చెన్నై వరకు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు అవసరమైన నిదులు, దుగ్గిరాజపట్నం పోర్టు నిర్మాణానికి నిదులు వంటివి సాధించడం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల మనోభావాలతో ముడిపడి 32 మంది ప్రాణాలు కోల్పోగా ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్నిప్రవేటు పరం కాకుండా ఆపేందుకు అవసరమైన గురుతర బాధ్యత యుద్ధప్రాతిపధికన పవన్ కళ్యాణ్ తీసుకోవాల్సి ఉంది. సుధీర్ఘ రాజకీయ,పాలనా అనుభవమున్న నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ఆ బాధ్యత నాది కాదు అని గతంలో వలే పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వ్యాఖ్యానిస్తే ప్రజలు ఒప్పుకోరు. అదే సుధీర్ఘ రాజకీయానుభవమున్న నారా చంద్రబాబు నాయుడుతో ఈ ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేందుకు బిజెపి జాతీయ పార్టీ తర్జనభర్జన పడింది. ఆసమయంలో పవన్ కళ్యాణ్ స్వయంగా చొరవతీసుకుని బిజెపి జాతీయ నాయకత్వాన్ని టిడిపితో పొత్తుపెట్టుకునేందుకు ఒప్పించిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.దాని కొరకు జనసేనాని అనేక పర్యాయాలు ఎంతో ఓపికగా డిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారు.అదేవిధంగా ముఖ్యమంత్రి నారా బాబునాయుడు,కూటమికి చెందిన 21 మంది పార్లమెంటు సభ్యులను సమన్వయ పరచుకుని ముఖ్యమంత్రి ఆద్వర్యంలో డిల్లీకి వెళ్ళి ప్రధాని నరేంద్ర మోడీతో చర్చించి విభజన చట్టంలోని హామీలు, ప్రత్యేక హోదా సాధించుకునేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాలి. చంద్రబాబు నాయుడు కూడా ఈ విషయంలో పవన్ కళ్యాణ్ కు సంపూర్ణ సహకారం అందించే అవకాశం అధికంగా ఉంది.రాష్ట్ర ప్రయోజనాల కొరకు ఎక్కడ తగ్గాలో చంద్రబాబుకు బాగా తెలుసు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఏ నాయకునికి ఇవ్వని ప్రాధాన్యత ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు ఇస్తున్నారు. చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను నియమించుకున్నారు. పేరుకు ఉప ముఖ్యమంత్రులైనా వారికి ఎటువంటి ప్రత్యేక అధికారాలు ఉండేవి కావు. వారి అధికారాలన్నీ వారి శాఖలకే పరిమితం. ప్రస్తుత ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ ఒక్కరే సకల అధికారాలతో ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ కు అత్యంత ప్రాధాన్యత కలిగిన పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,నీటిపారుదల శాఖ కేటాయింపబడింది.చంద్రబాబు సూచనలతో రాష్ట్ర యంత్రాంగం మొత్తం ముఖ్యమంత్రికి ఇచ్చే గౌరవం ఉప ముఖ్యమంత్రి పవన్ కు కూడా ఇస్తున్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల అన్నింటిలో తన ఫోటోతో పాటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టించారు. ఈ పరిణామాలన్నీ చంద్రబాబు జనసేనానికి ఇచ్చే ప్రాముఖ్యతను తేటతెల్లం చేస్తున్నాయి.కనుక ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, పార్లమెంటు సభ్యులను సమన్వయ పరచుకుని కూటమిగా డిల్లీకి పోయి ప్రధాని నరేంద్ర మోడీ వద్ద తనకు ఉన్న పరపతిని ఉపయోగించి విభజన చట్టంలోని హామీలు, ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజీ సాదించాలి.

# సైబర్ క్రైమ్ వలలో పడుతున్న బాధితులు



అవును నిజమే రోజూ రోజూ సైబర్ క్రైమ్ కేటుగాళ్ళ చేతిలో ఎంతో మంది రోజు మోస పోతున్నారు, సైబర్ క్రైమ్ బాధితుల సంఖ్య రోజు రోజూ పైకి పెరిగిపోతున్నది, ఆధునిక భారత దేశంలో వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానం అర చేతిలో ప్రపంచాన్ని చూసే విధంగా తయారయింది, అదేవిధంగా మంచి ఎంత ఉంది చెడు అలాగే పెరుగుతూ వస్తుంది, ఒక పక్క సైబర్ నేరగాళు పెరుగుతూ వస్తున్నారు, వారి నుండి మనం కాపాడుకోవాలి. సైబర్ క్రైమ్ అంటే: అంటే ఇది సింపుల్ గా సైబర్ స్పేస్ ద్వారా ఒక కంప్యూటర్ ను గాని సెల్ ఫోన్ నీ అయిన, వేరే విధంగా ఉండే పర్సనల్ విషయాలను దొంగలించి కొంత మంది గ్రూప్ గాని లేదా సింగల్ వ్యక్తి గాని చేసిది సైబర్ క్రైమ్ అంటారు, ఇందులో నేరగాళ్లు చాలా రకాల టూల్స్ వాడి హ్యాక్ చేయడం జరుగుతుంది, ఇదంతా కొన్ని సార్లు మనకి తెలిసి తెలియకుండానే జరుగుతూ ఉంటుంది. సోషల్ మీడియా: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సోషల్ మీడియా విపరీతంగా వాడేది మన భారతీయులే, అందులో ఫేస్బుక్ ,ట్విట్టర్, వాట్సాప్ తదితర లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ఉన్నాయి, అయితే అందులో బాగా వాడే వారు ప్రతి ఒక్కరూ తమరు డాటా ను ఉపయోగించుకొని, మీలాంటి అకౌంట్ ఇంకొకటి ఓపెన్ చేసి మీ దగ్గరి ఫ్రెండ్స్ డబ్బులు అడగటం, ఇంకా ఫొటోస్ లాంటివి తీసుకోని ఫేక్ పోర్నోగ్రఫీ లో వాడుకొని లింక్స్ పంపి డబ్బులు అడిగి బెదిరించడం జరుగుతుంది, ఇవన్నీ మనం రెగ్యులర్గా చూస్తూ ఉంటాము, అయిన కూడా ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలను టార్గెట్ చేసి వాళ్ళ నుండి డబ్బులు అడగటం జరుగుతూంది, వాళ్లకు సరిగ్గా సోషల్ మీడియా ఎలా వాడాలో కూడా తెలియదు,అందువల్ల సోషల్ మీడియాలో ఉంటున్న అందరూ జాగ్రత్తగా పడాలి, ప్రతి అకౌంట్ ను ప్రైవేటు మోడ్ లోకి ఉంచాలి, ఫేక్ న్యూస్ కాల్స్ వస్తే వెంటనే సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేయాలి. ఫైనాన్షియల్ ఫ్రాడ్స్: ఈ మధ్య కాలంలో రోజూ రోజూ బ్యాంకింగ్ రంగం లో డబ్బులు కొట్టేయడం బాగా పెరిగింది, ఎక్కువగా ఇవే జరుగుతుంటాయి, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, లు ద్వారా డబ్బులు కొట్టేయడం సైబర్ నేరగాళ్లు బాగా పండిపోయారు, అయితే ముఖ్యంగా క్రెడిట్ కార్డు ద్వారా ఎక్కువగా సంభవిస్తున్నాయి, ఒక కార్డ్ తీసుకున్న తర్వాత వాళ్ళ డేటాను హాక్ చేసి నీకు తెలియకుండానే పెద్ద మొత్తంలో ఒకేసారి డబ్బులు వాడటం జరుగుతుంది, ఇదంతా బ్యాక్ గ్రౌండ్ లో నడుస్తునే ఉంటది, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో అయితే విపరీతంగా ఉంటుంది అని చెప్పాలి, వాళ్లకు క్రెడిట్ కార్డు కూడా ఎలా వాడాలో తెలియదు, అయిన తీసుకొని మోసపోతున్నారు, డెబిట్ కార్డ్ ద్వారా అయితే ఓటిపి ద్వారా కొన్ని వేల కోట్లు రూపాయలు కొట్టేసిన నేరగాళ్లు ఉన్నారు, ఈ కేసులు కూడా బాగా నమోదయ్యాయి అని చెప్పాలి, కాబట్టి బ్యాంకింగ్ వ్యవస్థ లో కూడా ప్రజలు కొద్దిగా అప్రమత్తంగా ఉండాలి అని తెలుసుకోవాలి, అదేవిధంగా ఏ బ్యాంక్ మీకు ఫోన్ చేసి ఓటిపీ చెప్పమని మీకు చెప్పదు కాబట్టి అందరూ జాగ్రత్త పడాలి. జాగ్రత్త పడాలి: అయితే ఫోన్ బ్యాంక్ అకౌంట్స్ క్రెడిట్ కార్డు డెబిట్ కార్డు, సోషల్ మీడియా, ఇవన్నీ వాడుతున్న ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలి మీకు ఏమైనా అనుమానాస్పద మెసేజ్ లు, ఓటిపీలు, లింక్స్, ఫొటోస్, లాంటివి వస్తె దానిని ఓపెన్ చేయకండి, సమస్య మీకు వస్తె వెంటనే సైబర్ క్రైమ్ బ్రాంచ్ వాళ్ళకి వెంటనే కంప్లయింట్ చేయండి, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విషయాలలో గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఇంకా కొద్దిగా అప్రమత్తంగా ఉండాలని చెప్పవచ్చు, ఎందుకంటే అక్కడ వీటిపై పెద్దగా అవగాహన ఉండదు, అందులో పెద్దగా చదువుకున్న వారు ఉండరు, కాబట్టి జాగ్రత్త లు తీసుకోవాలి.శిక్షలు పడతాయి: అయితే ఎవరైతే సైబర్ నేరాలకు సంబంధించి నేరం చేసిన వ్యక్తి కి గాని గ్రూప్ గానిఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ( అమాండెడ్ 2008) ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుంది, ఇందులో కనీసం మూడేళ్ల పాటు శిక్షలు అదేవిదంగా లక్ష రూపాయల ఫైన్ వరకు విధించే అవకాశం ఉన్నది, కాబట్టి సైబర్ నేరాల బారిన పకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలి అని చెప్పుకోవచ్చు, జై హింద్

**బి కిరణ్ ఫిషర్ 9133661793**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఎస్బీఐ ఛైర్మన్గా చల్లా శ్రీనివాసులు

ప్రతిపాదించిన ఎఫ్ఎస్ఐబీ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్బీఐ తదుపరి ఛైర్మన్గా చల్లా శ్రీనివాసులు శెట్టిని నియమించాలని కేంద్ర పరిధిలోని స్వయంప్రతిపత్త సంస్థ అయిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇనిస్టిట్యూషన్స్ బ్యూరో ప్రతిపాదించింది. పనితీరును దృష్టిలో ఉంచుకొని శెట్టిని సిఫార్సు చేసినట్లు ఎఫ్ఎస్ఐబీ నోటిఫికేషన్లో పేర్కొంది.
ఎస్బీఐ ఛైర్మన్ పదవి కోసం ఎఫ్ఎస్బీఐ ముగ్గురు వ్యక్తులను ఇంటర్వ్యూ చేసింది. వీరిలో బ్యాంక్ ప్రస్తుత డైరెక్టర్లలో ఒకరైన శెట్టిని ఎంపిక చేసింది. శ్రీనివాసులు అత్యంత సీనియర్ ఉద్యోగి. దాదాపు 36ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. ప్రస్తుతం ఎస్బీఐ ఛైర్మన్గా దినేష్ ఖరా పదవీకాలం ఆగస్టు 28న ముగియనుంది. శ్రీనివాసులు శెట్టి 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్గా ఎస్బీఐలో చేరారు.
2020లో ఎస్బీఐ బోర్డులో ఎండీగా నియమితులయ్యారు. ప్రస్తుతం అంతర్జాతీయ బ్యాంక్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ వింగ్స్ బాధ్యతలు చూస్తున్నారు. కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్లో విశేష అనుభవం ఉంది. అయితే ఎఫ్ఎస్ఐబీ సిఫార్సు తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ నియామకాల కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుంది.



## టెక్ మహీంద్రా ప్రాజెక్ట్ ఇండస్




న్యూఢిల్లీ: ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా తాజాగా ప్రాజెక్ట్ ఇండస్ను ప్రారంభించింది. బహుళ భారతీయ భాషలు, మాండలికాలలో సంభాషించడానికి దేశీయంగా రూపొందించిన లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) ఇది. ఇండస్ ఎల్ఎల్ఎం మొదటి దశ హిందీ భాషతోపాటు దాని 37కుపైగా మాండలికాల కోసం అభివృద్ధి చేశారు. ఇండస్ మోడల్ ప్రారంభంలో మౌలిక సదుపాయాలు, కంప్యూటింగ్ను ఒక సేవగా, సంస్థలకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలను అందించడం వంటి కీలక ప్రాజెక్టులపై దృష్టి పెడుతుందని కంపెనీ తెలిపింది. ఎల్ఎల్ఎంకు అవసరమైన అధిక%-%పనితీరు గల కంప్యూటింగ్ సొల్యూషన్స్, స్టోరేజ్, నెట్వర్కింగ్ సామర్థ్యాలను ఉపయోగించుకోవడానికి డెల్ టెక్నాలజీస్తో టెక్ మహీంద్రా చేతులు కలిపింది. కస్టమర్లు జెన్ఏఐ అప్లికేషన్లలో ఇండస్ మోడల్ను ఏకీకృతం చేసేందుకు వీలుగా ఇంటెల్ జియాన్ ప్రాసెసర్లు, వన్ఏపీఐ సాఫ్ట్వేర్, ఇంటెల్ అడ్వాన్స్ మ్యాట్రిక్స్ ఎక్స్టెన్షన్స్ సహా ఇంటెల్ ఆధారిత మౌలిక సదుపాయాల పరిష్కారాలను ప్రాజెక్ట్ ఇండస్ స్వీకరిస్తుంది.

### తప్పుడు సలహాలు ఇక కుదరవు!! సెబీ కొత్త రూల్స్



ముంబై: సెక్యూరిటీస్ లావాదేవీలపై అనియంత్రిత ఫైనాన్షియల్ ఇన్ఫ్లుయెన్సర్లు (ఫిన్ఫ్లుయెన్సర్లు) ఇచ్చే తప్పుడు సలహాలతో తలెత్తే రిస్కులపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఈ అంశంపై దృష్టి సారించింది. ఫిన్ఫ్లుయెన్సర్లను నియంత్రణ పరిధిలోకి తెస్తూ నిబంధనలను ఆమోదించింది. వీటి ప్రకారం ప్రతిఫలం తీసుకుని కచ్చితమైన రాబడులు వస్తాయంటూ సలహాలిచ్చే వ్యక్తులతో సెబీ నియంత్రణలోని వ్యక్తులు (బ్రోకర్లు మొదలైనవారు) కలిసి పని చేయకూడదు. సాధారణంగా కమీషన్ ప్రాతిపదికన పని చేసే ఫిన్ఫ్లుయెన్సర్లకు కొన్నాళ్లుగా తమ ఫాలోయర్ల ఆర్థిక నిర్ణయాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నారు. తామిచ్చే సలహాల విషయంలో ఫిన్ఫ్లుయెన్సర్లు జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు తాజా సెబీ నిబంధనలు ఉపయోగపడనున్నాయి. మరోవైపు, తరచుగా ట్రేడయ్యే షేర్లను డీలిస్ట్ చేయడానికి సంబంధించి ఫిక్సిడ్ ధర ప్రక్రియను ప్రవేశపెట్టాలని సెబీ నిర్ణయించింది. అలాగే, ఇన్వెస్ట్మెంట్, హోల్డింగ్ కంపెనీల (ఐహెచ్సీ) డీలిస్టింగ్ ఫ్రేమ్వర్క్ను కూడా ఆవిష్కరించింది. ఫిక్స్ ధర విధానంలో డీలిస్టింగ్కు ఫ్లోర్ ధర కంటే కనీసం 15 శాతం ప్రీమియంతో ఆఫర్ను చేపట్టవలసి ఉంటుంది. డెరివేటివ్స్ నిబంధనలు కఠినతరం.. ఇండివిడ్యువల్ స్టాక్స్ను డెరివేటివ్స్ సెగ్మెంట్లో చేర్చడం, తీసివేయడానికి సంబంధించిన నిబంధనలను సెబీ కఠినతరం చేసింది. క్యాష్ మార్కెట్లో పనితీరును బట్టి వాటిని చేర్చడం లేదా తీసివేయడమనేది ఉంటుందని పేర్కొంది. తక్కువ టర్నోవరు ఉన్న స్టాక్స్ను ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్ సెగ్మెంట్ నుంచి తప్పించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. మరోవైపు, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్ కేటగిరీని పరిశీలించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఇది సెకండరీ మార్కెట్ అడ్వైజరీ కమిటీకి తన నివేదికను సమర్పిస్తుందని సెబీ చీఫ్ మాధవి పురి బచ్ తెలిపారు.

### మొబైల్ ప్లాన్ల ధరలను సవరించిన

## జియో - ఎయిర్టెల్ - వొడాఫోన్ ఐడియా




ప్రముఖ టెలికాం కంపెనీలైన జియో , ఎయిర్టెల్ , వొడాఫోన్ ఐడియా తమ మొబైల్ టారిఫ్ ధరలను పెంచాయి. తొలుత జియో పెంపు నిర్ణయం ప్రకటించగా.. ఎయిర్టెల్, వొడాఫోన్ అదే బాటలో నడిచాయి. జియో, ఎయిర్టెల్ సవరించిన ప్లాన్లు జులై 3 నుంచి అందుబాటులోకి రానుండగా.. వొడాఫోన్ ఐడియా ప్లాన్లు జులై 4 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ లోపు రీఛార్జి చేసుకున్న వారికి పాత ధరలే వర్తిస్తాయి. పెరిగిన ఛార్జీలతో 28 రోజులకు జియోలో కనీస రీఛార్జి మొత్తం రూ.189కి చేరగా.. ఎయిర్టెల్, వొడాఫోన్ ఐడియాలో రూ.199కి పెరిగింది. 56 రోజుల ప్లాన్ విషయంలో మూడు టెలికాం కంపెనీల ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే 84 రోజుల ప్లాన్ ధర జియోలో రూ.666 నుంచి రూ.799కి పెరగ్గా.. ఎయిర్టెల్, వొడాఫోన్ ఐడియా ప్రీపెయిడ్ ప్లాన్ ధరలు రూ.719 నుంచి ఏకంగా రూ.859కి ఎగబాకాయి. డేటా ప్లాన్, పోస్ట్ పెయిడ్ ధరలూ భారీగానే పెరిగాయి. దీనికి తోడు ఇన్నాళ్లు కనీస రీఛార్జి ప్యాకేజీలపై 5జీ డేటాను ఉచితంగా, అపరిమితంగా ఇస్తూ వచ్చిన జియో, ఎయిర్టెల్ సంస్థలు ప్లాన్ల సవరణ సందర్భంగా కొత్త నిబంధనను తీసుకొచ్చాయి. ఎవరైతే 2జీబీ కంటే ఎక్కువ రీఛార్జి చేస్తారో వారికే అపరిమిత 5జీ డేటాను అందిస్తామని ప్రకటించాయి. దీంతో 5జీ ఫోన్ ఉండి అపరిమిత డేటా ఆనందించాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అంటే జియో యూజర్లు 84 రోజులకు రూ.859తోనూ, ఎయిర్టెల్ యూజర్లు రూ.979 రీఛార్జి చేయాల్సి ఉంటుంది.

### సంపదనంతా దానం చేస్తున్న వారెన్ బఫెట్



బెర్క్షైర్ హతావే ఛైర్మన్, సీఈవో వారెన్ బఫెట్ రూ.44,200 కోట్లు దానం చేస్తున్నారు. ప్రపంచంలో 10వ అత్యంత సంపన్నుడైన బఫెట్ 5.3 బిలియన్ డాలర్ల విలువైన 1.3 కోట్ల బెర్క్షైర్ హతావే స్టాక్స్ను బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్కు, నాలుగు కుటుంబ ఛారిటీలకు విరాళంగా ఇస్తున్నారు. 2006 తర్వాత ఇది ఆయన ఇస్తున్న అత్యధిక వార్షిక విరాళం.సంపాదనకు, సంపదకు మారుపేరైన వారెన్ బఫెట్ గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. అయితే ఆయన దాతృత్వం గురించి, విరాళాల గురించి తక్కువ మందికి తెలిసి ఉంటుంది. తాజాగా ప్రకటించిన విరాళంతో కలిపి స్వచ్ఛంద సంస్థలకు ఆయన అందించిన మొత్తం విరాళాలు 57 బిలియన్ డాలర్లకు (సుమారు 4.7 లక్షల కోట్లు) పెరిగాయి. గేట్స్ ఫౌండేషన్ కు బఫెట్ ఇప్పటివరకూ 43 బిలియన్ డాలర్లకు పైగా విలువైన బెర్క్ షైర్ షేర్లను విరాళంగా ఇచ్చారు. తన మొదటి భార్య పేరు మీద ఉన్న సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్ కు 9,93,035 షేర్లను, తన పిల్లలు హొవార్డ్, సుసాన్, పీటర్ నేతృత్వంలోని మూడు స్వచ్ఛంద సంస్థలకు కూడా 6,95,122 షేర్లను బఫెట్ విరాళంగా ఇచ్చారు. బెర్క్ షైర్లో1965 నుంచి తాను నిర్మించిన సంపదలో 99 శాతానికి పైగా విరాళంగా ఇవ్వాలని 93 ఏళ్ల బఫెట్ యోచిస్తున్నారు. దీనికి సంబంధించిన వీలునామాను ఆయనతదనంతరం ఆయన పిల్లలు అమలు చేయనున్నారు. బెర్క్షైర్ సుమారు 880 బిలియన్ డాలర్ల సమ్మేళనం. ఇది బీఎన్ఎస్ఎఫ్ రైల్రోడ్, గీకో కార్ ఇన్సూరెన్స్, యాపిల్ వంటి స్టాక్స్తో సహ డజన్ల కొద్దీ వ్యాపారాలను కలిగి ఉంది.

### వినూత్న హైపర్థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్

## కీమోథెరపీతో ఏఓఐ లో అపెండిక్స్ క్యాన్సర్కు చికిత్స

విజయవాడ.. అపెండిక్స్ కు వేరే హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న తరువాత తీవ్రమైన కడుపు నొప్పి మరియు బొడ్డు హెర్నియా ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న 54 ఏళ్ల పురుషునికి విజయవంతంగా విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (%ూూ×%), కానూరు చికిత్స అందించింది. అతను లో -గ్రేడ్ మ్యూకినస్ అపెండిషియల్ నియోప్లాజమ్తో బాధపడుతున్నాడు, ఇది అపెండిక్స్లో ఉద్భవించే అరుదైన క్యాన్సర్. ఇది శ్లేష్మం ఉత్పత్తి చేసే కణితి కణాల పెరుగుదలను కలిగి ఉంటుంది. ఈ కణితులను "లో -గ్రేడ్"గా పరిగణిస్తారు, అంటే అవి నెమ్మదిగా పెరుగుతాయి మరియు హై -గ్రేడ్ కణితులతో పోలిస్తే దూకుడు తక్కువ గా ఉంటాయి. అయినప్పటికీ, అవి ఉదర కుహరంలో వ్యాప్తి చెందుతాయి.
రోగి పొత్తికడుపు నుండి క్యాన్సర్ కణజాలాన్ని తొలగించడానికి సైటోరేడక్టివ్ సర్జరీ చేయించుకున్నాడు. దీనిలో భాగంగా పెద్దప్రేగు మరియు పెరిటోనియం యొక్క భాగాన్ని తొలగించడం



చేశారు. దీని తర్వాత హైపర్థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కీమోథెరపీ చేశారు, ఆ భాగంలో మిగిలిన క్యాన్సర్ కణాలను తొలగించడానికి ఉదర కుహరానికి హైపర్థెర్మిక్ కీమోథెరపీ చికిత్స చేయబడింది. ఈ సంక్లిష్ట ప్రక్రియను డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి మరియు డాక్టర్ విజయ్ కోడూరు నేతృత్వంలోని ప్రత్యేక శస్త్రచికిత్స బృందం నిర్వహించింది, డాక్టర్ మృదుల టి. మరియు డాక్టర్ ఉమాతో కూడిన అనస్థీషియా బృందం వీరికి సహకరించింది.
డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి, సర్జికల్ ఆంకాలజిస్ట్, ఏఓఐ విజయవాడ మాట్లాడుతూ "రోగి ఫలితాలను గణనీయంగా మెరుగుపరిచే అధునాతన క్యాన్సర్ చికిత్సలను అందించడానికి మా బృందం కట్టుబడి ఉంది. ఈ సందర్భంలో హైపర్థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కీమోథెరపీ విజయవంతమైన ఉపయోగం సంక్లిష్ట ఆంకోలాజికల్ పరిస్థితులకు చికిత్స చేయడానికి వినూత్న పద్ధతులను ఉపయోగించగల మా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది." అని అన్నారు. ఏఓఐ, విజయవాడ ఆర్సిఓఒ, మహేంద్రరెడ్డి మాట్లాడుతూ, "అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ)లో అత్యంత సవాళ్లతో కూడుకున్న కేసులను నిర్వహించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య బృందాన్ని మేము కలిగి ఉన్నాము. ఈ అధునాతన ప్రక్రియ పరంగా మా వైద్యులు చూపిన నైపుణ్యం మరియు అంకితభావం అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని అన్నారు

## జూలై 03న ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ ఈక్విటీ షేర్ల పబ్లిక్ ఆఫర్

ముంబై: ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ను 2024 జూలై 03 బుధవారం నాడు ప్రారంభించనుంది. బిడ్/ఆఫర్ 2024 జూలై 05 శుక్రవారం నాడు ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్/ఆఫర్ తేదీ 2024 జూలై 2గా ఉంటుంది. ఆఫర్కి సంబంధించి ధర శ్రేణి ఒక్కో షేరుకు రూ. 960 నుంచి రూ. 1,008 వరకు ఉంటుంది. కనీసం 14 ఈక్విటీ షేర్లకు, అటుపైన 14 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కింద రూ. 10 ముఖ విలువ చేసే ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ షేర్లను ఈక్విటీ షేరు ఒక్కంటికి %ి?ర% ధర చొప్పున (ఈక్విటీ షేరుకు ప్రీమియంతో కలిపి) సుమారు విలువ చేసే షేర్లను కంపెనీ విక్రయించనుంది. ఇందులో రూ. 800 కోట్ల వరకు విలువ చేసే ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుండగా 1,14,28,839 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనుంది. ఇందులో సతీష్




రమణ్లాల్ మెహతా 4,20,000 వరకు, నమితా వికాస్ థాపర్ 12,68,600 వరకు, సమీత్ సతీష్ మెహతా 10,000 వరకు, సునీల్ రజనీకాంత్ మెహతా 40,000 షేర్ల వరకు (ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్లు), బీసీ ఇన్వెస్ట్మెంట్స్ లిమిటెడ్ (ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్హోల్డర్) 72,34,085 వరకు షేర్లను విక్రయించనున్నారు. అలాగే ప్రమోటర్ (గ్రూప్ సెల్లింగ్ షేర్హోల్డర్లు 13,42,586 వరకు షేర్లను, రుణ్కుమార్ పురుషోత్తమ్లాల్ ఖన్నా (ఇండివిడ్యువల్ సెల్లింగ్ షేర్హోల్డరు) 3,00,000 వరకు షేర్లను, ఇతరత్రా సెల్లింగ్ షేర్హోల్డర్లు 8,13,568 వరకు షేర్లను విక్రయించనున్నారు. అర్హత కలిగిన ఉద్యోగుల కోసం 1,08,900 వరకు షేర్లు కేటాయించబడతాయి. అర్హత కలిగిన ఉద్యోగులకు ఎంప్లాయీ రిజర్వేషన్ పోర్షన్ కింద ఒక్కో షేరుకు రూ. 90 వరకు డిస్కౌంటు ఇవ్వబడుతుంది. ఇష్యూ ద్వారా నికరంగా సమీకరించిన నిధులను, కంపెనీ తీసుకున్న రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించేసేందుకు లేదా ముందస్తుగా చెల్లించేందుకు, మరియు ఇతరత్రా సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం సంస్థ వినియోగించుకోనుంది. ఈ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ చేయబడతాయి. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, జెఫ్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జె.పి. మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఆఫర్కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## టొయోటా కిర్లోస్కర్ మోటార్కు సిఐఐ గ్రీన్కో గోల్డ్ రేటింగ్ అవార్డు

బెంగళూరు : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక గ్రీన్కో గోల్డ్ రేటెడ్ కంపెనీ అవార్డును గెలుచుకున్న టయోటా కిర్లోస్కర్ మోటార్ తన డీలర్షిప్, రాజేష్ టయోటా (రాజస్థాన్ జైపూర్లో ఉంది) సాధించినందుకు గర్వంగా ఉంది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో గ్రీన్ బిజినెస్ సెంటర్ . డీలర్షిప్ యొక్క పర్యావరణ కార్యక్రమాల సమగ్ర అంచనాను అనుసరించి, బంగారు రేటింగ్తో రాజేష్ టయోటాను గుర్తించింది. టయోటా ఎన్విరాన్మెంటల్ ఛాలెంజ్ 2050 (లో వివరించిన విశాల దృక్పథానికి అనుగుణంగా పర్యావరణ సుస్థిరత పట్ల రాజేష్ టయోటా యొక్క తిరుగులేని నిబద్ధతను ఈ ముఖ్యమైన




సాఫల్యం నొక్కి చెబుతుంది.
టయోటా కిర్లోస్కర్ మోటార్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ డైరెక్టర్ బి. పద్మనాభ తన ఆలోచనలను వ్యక్తం చేస్తూ, వద్ద, సానుకూల మార్పును తీసుకురావడానికి మరియు పర్యావరణ స్థిరత్వంలో కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పడానికి మేము మా కార్పొరేట్ బాధ్యతను స్వీకరిస్తాము. ఈ ప్రయాణంలో మా వాటాదారులందరినీ వాల్యూ చైన్లో తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము. మేము మా వ్యాపార భాగస్వాములను చేతితో పట్టుకోవడం మరియు మా తయారీ యూనిట్ నుండి ఉత్తమ పద్ధతులను భాగస్వామ్యం చేయడం ద్వారా వారి వద్ద సంస్థ ప్రాథమిక అంశాలను నిర్మించడంపై దృష్టి పెడతాము. మేము మా వ్యాపార భాగస్వాముల యొక్క వివిధ అంతర్గత మదింపులు మరియు రేటింగ్ వ్యవస్థను - సరఫరాదారులు మరియు డీలర్ వద్ద నిర్వహిస్తామన్నారు.

## ప్రైడ్ సెలబ్రేషన్స్తో సింక్రోనీ ఎల్జిబిటిక్యూ వేడుక

హైదరాబాద్ : ప్రముఖ వినియోగదారు ఆర్థిక సంస్థ అయిన సింక్రోనీ, తమ ప్రైడ్ నెట్వర్క్ ఎంప్లాయీ రిసోర్స్ గ్రూప్ ద్వారా సంస్థ మరియు విస్తృత హైదరాబాద్ కమ్యూనిటీలో ఇంక్లూజివిటీ మరియు అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రైడ్ మంత్ 2024ని జరుపుకుంది. సమానత్వం , వైవిధ్యత మరియు చేరికకు కంపెనీ యొక్క నిబద్ధత దాని రెండవ వార్షిక ప్రైడ్ మార్చ్ మరియు శక్తివంతమైన క్వీర్ ఫియస్టాను నిర్వహించడానికి మొబ్బెరా ఫౌండేషన్తో భాగస్వామ్యం ద్వారా ఉదహరించబడింది. ఈ సంవత్సరం ప్రైడ్ మార్చ్ ఒక ఉత్సాహపూరితమైన కార్యక్రమం గా జరిగింది , ఇది ఉద్యోగులు తమదైన వ్యక్తిత్వంతో ఉండటానికి, ఎల్జిబిటిక్యూం చేరికను పెంపొందించడం మరియు వైవిధ్యత దృశ్యాన్ని మార్చడం కోసం కంపెనీ యొక్క మద్దతును నొక్కిచెప్పింది. పరేడ్లో సింక్రోనీ ఉద్యోగులు మరియు భాగస్వాములు గర్వంగా కనిపించారు. వారితో పాటు హైదరాబాద్లోని యు.ఎస్. కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మరియు 350 మందికి పైగా మద్దతుదారులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు, సానుకూల కార్యాలయ సంస్కృతి మరియు సమగ్ర ఉద్యోగి ప్రయోజనాల ద్వారా వ్యక్తులను శక్తివంతం చేయడంలో వారి నిబద్ధతను గౌరవించారు. ఈ కార్యక్రమం సంస్థ యొక్క విభిన్న ప్రతిభను పునరుద్ఘాటించటం తో పాటుగా , పాల్గొనేవారికి కనెక్ట్ అవ్వడానికి,



నేర్చుకోవడానికి మరియు వేడుక జరుపుకోవడానికి అవకాశాన్ని అందించింది. "వరుసగా మేము నిర్వహించిన రెండవ ప్రైడ్ మార్చ్ కోసం చాలా మంది ఉద్యోగులు మరియు మా భాగస్వాములను చూసి నేను సంతోషించాను! వారి శక్తి స్ఫూర్తిదాయకం , మరియు ఇది నిజంగా సింక్రోనీ ఎంతగా సమ్మిళితతకు విలువనిస్తుందో చూపిస్తుంది. ప్రతి ఒక్కరూ తమంతట తాముగా సౌకర్యవంతమైన రీతిలో ఉండేలా వర్క్ప్లేస్ని సృష్టించడం గురించి మేము ప్రయత్నాలను చేస్తున్నాము " అని సింక్రోనీలో విపి , ప్రొడక్ట్ మేనేజర్ మరియు ప్రైడ్ ఈఆర్జి ఇండియా లీడ్ నిర్మల్ మాత్రేజా అన్నారు. "వైవిధ్యత మరియు చేరికలు మమ్మల్ని ఒక గొప్ప కంపెనీగా చేశాయి మరియు మేము ప్రతి వ్యక్తి యొక్క ప్రత్యేక ప్రతిభను వేడుక జరుపుకుంటున్నాము . ఉద్యోగి మొత్తం శ్రేయస్సు మరియు ఉద్యోగులు - తొలుత అనే అభ్యాసాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రగతిశీల సంస్థలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను " అని అన్నారాయన.హైదరాబాద్లోని యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ, "నాలెడ్జ్ సిటీలోని సింక్రోనీ క్యాంపస్లో ప్రైడ్ మార్చ్లో పాల్గొనడం నాకు చాలా గర్వంగా ఉంది ఎల్జిబిటిక్యూం కమ్యూనిటీని స్వాగతించేలా మరియు విలువైనదిగా భావించేలా సింక్రోనీ వంటి కంపెనీలు మరింత సమగ్రమైన కార్యాలయాలను నిర్మించడంలో సహాయపడుతున్నాయి. వైవిధ్యత ముఖ్యమైనది మరియు ఇది మంచి వ్యాపార అర్థాన్ని కూడా కలిగిస్తుంది..." అని అన్నారు.ఈ నెల ఉత్సవాల్లో భాగంగా, హైటెక్ సిటీలోని ఫీనిక్స్ అరేనాలో జరిగిన మొబ్బెరా ఫౌండేషన్ యొక్క వైబ్రెంట్ క్వీర్ ఫియస్టాతో సింక్రోనీ భాగస్వామిగా ఉంది. డ్రాగ్, బాలీవుడ్ ఫ్రీస్టైల్, కథక్, పొయెట్రీ, మెంటల్ హెల్త్ ఎక్స్ప్రెషన్ డ్యాన్స్, వెస్ట్రన్ క్లాసికల్ సింగింగ్ మరియు భరతనాట్యం వంటి వివిధ ప్రదర్శనల ద్వారా క్వీర్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ ఒక వేదికను అందించింది. అంతేకాకుండా, ఈ ఈవెంట్ ఎల్జిబిటిక్యూం వ్యవస్థాపకులకు స్టాల్స్ను ఏర్పాటు చేయడానికి మరియు వారి ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి విలువైన అవకాశాలను అందించింది, వారి ప్రయత్నాలకు తగిన మద్దతునిస్తుంది.

## కోరమండల్ నుంచి కొత్త 'పారమ్ఫోస్ ప్లస్'ఎరువు




హైదరాబాద్, : భారతదేశంలో అగ్రి సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగళూరులో కొత్త మెగ్నీషియం-ఫోర్టిఫైడ్ కాంప్లెక్స్ గ్రేడ్ ఎరువు 'పారమ్ఫోస్ ప్లస్'ని ప్రారంభించింది. కర్నాటక మరియు తమిళనాడు అంతటా కంపెనీ సీనియర్ లీడర్షిప్ టీమ్ మరియు కీలక ఛానెల్ పార్టనర్ల సమక్షంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శంకరసుబ్రమణియన్ ఎస్ ఈ ఉత్పత్తిని ప్రారంభించారు.'పారమ్ఫోస్ ప్లస్' ఎరువులో 16% నత్రజని, 20% భాస్వరం మరియు 13% సల్ఫర్తో పాటు అదనంగా 0.6% మెగ్నీషియం ఉంటుంది. జోడించిన మెగ్నీషియం కిరణజన్య సంయోగక్రియ, క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచుతుంది మరియు నాణ్యత మరియు దిగుబడి రెండింటిలోనూ మెరుగుదలకు దారితీసే మొక్కల ఏపుగా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది బహుముఖమైనది మరియు వరి, పత్తి, మొక్కజొన్న, చెరకు, పప్పులు, రాగులు, వేరుశెనగ, నూనెగింజలు మరియు కూరగాయలతో సహా అనేక రకాల పంటలకు బేసల్ మరియు టాప్ డ్రెస్సింగ్గా వర్తించవచ్చు. అదనంగా, ఇది తృణధాన్యాలు, చిక్కుళ్ళు, గడ్డ దినుసుల పంటలు, పండ్లను మోసే మొక్కలు మరియు వివిధ ఉద్యానవన పంటలపై ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటుంది, విభిన్న వ్యవసాయ పద్ధతులలో సమగ్ర పోషక మద్దతును అందిస్తుంది.ఆరు దశాబ్దాల వారసత్వంతో, ముఖ్యంగా కర్ణాటకలో అత్యంత విశ్వసనీయమైన ఎరువుల బ్రాండ్లలో 'పారమ్ఫోస్' ఆవిర్భవించింది, కోరమాండల్ రాష్ట్రంలో నాయకత్వ స్థానాన్ని నిలబెట్టుకునేలా చేసింది. పరంఫోస్ గ్రాన్యూల్స్ స్వేచ్ఛగా ప్రవహించేవి మరియు సీడ్ డ్రిల్ అప్లికేషన్ మరియు బ్రాడ్కాస్టింగ్ రెండింటికీ అనుకూలంగా ఉంటాయి. కొత్త ఉత్పత్తి మెగ్నీషియం పోషకం యొక్క ప్రయోజనాలతో పూర్తి చేస్తుంది మరియు వివిధ పంటలకు సమతుల్య ఫలదీకరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.బెంగళూరులో జరిగిన లాంచ్ ఈవెంట్లో పారామ్ఫోస్ ప్లస్ను ఆవిష్కరించిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శంకరసుబ్రమణియన్ ఎస్ మాట్లాడుతూ, "పరమ్ఫోస్ యొక్క మెరుగైన వెర్షన్ అయిన పారామ్ఫోస్ ప్లస్, పంటల వృక్ష పెరుగుదలను మెరుగుపరిచే 'మెగ్నీషియం'తో బలపర్చబడింది. మరియు పెరిగిన దిగుబడి మరియు అధిక నాణ్యతకు దారితీసే ప్రారంభ పచ్చదనాన్ని అందిస్తుంది. ఎరువులలో కోరమాండల్ యొక్క ఆవిష్కరణ పోషక సామర్థ్యాన్ని పెంచడం, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం మరియు భారతదేశంలో వ్యవసాయం యొక్క ఆర్థిక సాధ్యతను మెరుగుపరచడంలో మా నిబద్ధత మరియు అంకితభావానికి నిదర్శనం. ఈ ఆవిష్కరణ భారతదేశంలో బలవర్ధకమైన ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా ఉంటుంది అన్నారు.

## జూలై 1 నుంచి కొత్త సిమ్ కార్డ్ రూల్స్



మీరు మొబైల్ ఫోన్ వినియోగదారులా.. అయితే ఈ వార్త మీకోసమే. ఎందుకంటే టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ కి సంబంధించిన నిబంధనలలో కీలకమైన మార్పులు చేసింది. ఈ మార్పులు జూలై 1, 2024 నుంచి అమలులోకి వస్తాయి. స్మార్ట్ఫోన్ వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిమ్ కార్డులు తీసుకోవడం, మార్పు చేసే విషయంలో వీటిని అమలు చేస్తున్నట్లు ట్రాయ్ చెబుతోంది. నిబంధనలను ఎందుకు మార్చారు ఇటీవలి కాలంలో వ్యక్తుల సమాచారాన్ని దుర్వినియోగం చేసి వారి సిమ్కార్డులను పోర్ట్(%జూశీ్‌%) చేయడం వంటి మోసాల సంఘటనలు చాలా ఎక్కువ అవుతున్నందున ఈ మార్పులు చేయబడ్డాయి. వినియోగదారుల భద్రత, వారి సమాచారాన్ని సురక్షితంగా ఉంచడం వంటి అంశాల నేపథ్యంలో కొత్త నిబంధనలను అమలు చేస్తున్నట్లు ట్రాయ్ తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం మొబైల్ నంబర్ పోర్టబిలిటీ ప్రక్రియ మరింత కఠినతరం కానుంది. తద్వారా మోసాలను అరికట్టవచ్చని ట్రాయ్ అధికారులు చెబుతున్నారు.
మరింత అలర్ట్ కొత్త నిబంధనల ప్రకారం ఒక వినియోగదారు తన సిమ్ను పోర్ట్ చేయాలనుకుంటే, అతను మొదట తన దరఖాస్తును సమర్పించాలి. ఆపై అతను కొంత సమయం వేచి ఉండాలి. ఈ కొత్త ప్రక్రియ కారణంగా వినియోగదారులు వారి గుర్తింపు, ఇతర సమాచారాన్ని ధృవీకరిస్తారు. కొత్త నిబంధనల ప్రకారం వినియోగదారులు తమ సమాచారాన్ని ధృవీకరించడానికి ని పొందుతారు. కానీ వారు పోర్టింగ్ ప్రక్రియలో దీనిని ఉపయోగిస్తారు. ఈ కొత్త పద్ధతి వినియోగదారులకు కొంత అసౌకర్యాన్ని కలిగించవచ్చు. కానీ వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని %ు=ూ×% దీన్ని అమలు చేయనుంది. ఈ మార్పుతో మొబైల్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. వారు తమ సిమ్ కార్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. కొత్త నియమాలు పొరపాటున మీ ఫోన్ దొంగిలించబడి ఉంటే, ఎఫ్ఐఆర్ కాపీని అందిస్తే మీకు కొత్త సిమ్ కార్డ్ వచ్చేది. కానీ ఇప్పుడు అలా కాదు. జులై 1 నుంచి ఇలాంటి సంఘటన ఏదైనా జరిగితే కొత్త సిమ్ కోసం కొంత కాలం ఆగాల్సిందే. అంటే ఇప్పుడు మీరు కొత్త సిమ్ కోసం 7 రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తుంది.ఇది కాకుండా సిమ్ కార్డును మార్చుకున్న వారు కూడా మొబైల్ నంబర్ పోర్ట్ కోసం 7 రోజులు వేచి ఉండాలి. అంటే మీరు ఈరోజు కొనుగోలు చేస్తే, వచ్చే 7 రోజుల తర్వాత మీ కొత్త సిమ్ మీకు లభిస్తుంది. ఇలా చేయడం వెనుక ఉద్దేశం సిమ్ స్వాపింగ్ మోసం నుంచి రక్షించడం. అదే సమయంలో సిమ్ కార్డ్ దొంగిలించబడిన తర్వాత, అదే నంబర్ ఉన్న ఇతర సిమ్ కార్డులో యాక్టివేట్ చేయబడిన అనేక కేసులు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ నిర్ణయంతో ఇలాంటి మోసాలు తగ్గే అవకాశం ఉంటుంది.

## దేశంలో సేఫెస్ట్ కార్లు ఇవే



ఈ రోజుల్లో కార్లలోని సేఫ్టీ ఫీచర్లపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పుడు కొత్త కారును కొనుగోలు చేసే ముందు దాని గురించి పూర్తి సమాచారం తెలుసుకొని తర్వాత మాత్రమే షోరూమ్కి వెళుతున్నారు. ప్రభుత్వం బేస్ మోడల్లో కొన్ని భద్రతా ఫీచర్లు అదించాలని కంపెనీలకు స్పష్టం చేసింది. అయితే ఇది కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఇలా ఉండేదికాదు. ఇప్పుడు గ్లోబల్ ఎన్సిఏపీ క్రాష్ టెస్ట్ సేఫ్టీ రేటింగ్లు కొనుగోలుదారులకు చాలా నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. దేశంలో టాటా, మహీంద్రా కార్లు భద్రతలో అగ్రస్థానంలో ఉన్నాయి. 5 స్టార్ సేఫ్టీ రేటింగ్ను పొందిన భారతదేశంలోని సురక్షితమైన గుర్తింపు దక్కించుకున్నాయి. వాటి గురించి వివరంగా తెలుసుకుందాం.టాటా సఫారీ గ్లోబల్ ఎన్సిఏపీ క్రాష్ టెస్ట్లో టాటా సఫారీ 5 స్టార్ సేఫ్టీ రేటింగ్ను సాధించింది. 34 మార్కులకు 33.05 మార్కులు వచ్చాయి. దీని డిజైన్ ఇప్పుడు చాలా ఆకట్టుకుంటుంది. టాటా సఫారిలో 2.0%ూ% టర్బో ఇంజన్ ఉంది. ఇది 170పిఎస్ పవర్, 350ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 6 స్పీడ్ ఏటి గేర్బాక్స్ ఫెసిలిటిని కలిగి ఉంది. టాటా సఫారీ ధర రూ.16.19 లక్షల నుంచి రూ.25.59 లక్షల వరకు ఉంది. మహీంద్రా స్కార్పియో ఎన్ మహీంద్రా స్కార్పియో ఎన్ దాని విభాగంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్యువి ఇది గ్లోబల్ ఎన్సిఏపీ క్రాష్ టెస్ట్లో 5 స్టార్ సేఫ్టీ రేటింగ్ను దక్కించుకుంది. 34 మార్కులకు గాను 29.25 మార్కులు సాధించింది. దీని ధర రూ.13.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. స్కార్పియో ఎన్ 1997 సిసి , 2198 సిసి ఇంజిన్లను కలిగి ఉన్న రెండు ఇంజన్ వేరియంట్లలో వస్తుంది. ఈ ఇంజన్లు వరుసగా 130 బిహెచ్పి , 200 బిహెచ్పి పవర్ రిలీజ్ చేస్తాయి. ఇందులో మీకు ఆటోమేటిక్ గేర్బాక్స్ కూడా లభిస్తుంది. వోక్స్వాగన్ విర్టస్గ్లోబల్ ఎన్సిఏపీ క్రాష్ టెస్ట్లో వోక్స్వాగన్ విర్టస్ 5 స్టార్ సేఫ్టీ రేటింగ్ను దక్కించుకుంది. 34 మార్కులకు 33.05 మార్కులు సాధించింది. డిజైన్, ఫీచర్ల పరంగా ఇది బెస్ట్గా ఉంటుంది. విర్టస్ %ం% ధర రూ. 11.56 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇంజన్ గురించి మాట్లాడితే మీకు 1.0 లీటర్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది ఒక లీటర్కి 22 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. ఇందులో మీరు చాలా మంచి స్పేస్, ఫీచర్లను చూస్తారు.

### అత్యధిక లాభాలు ఆర్జిస్తున్న

## కంపెనీలు టాప్ ప్లేస్లో రిలయన్స్



గత ఆర్థిక సంవత్సరం ఇండియన్ కార్పొరేట్ కంపెనీలకు అద్భుతంగా గడిచింది. నిఫ్టీ50 కంపెనీల "పన్ను తర్వాతి లాభం" 23లోని రూ. 6.39 లక్షల కోట్ల నుంచి 27% పెరిగి 24లో రూ. 8.14 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ 50 కంపెనీల్లో 49 కంపెనీలు లాభాలను నమోదు చేయగా, గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కటి మాత్రమే నష్టాన్ని చవిచూసింది. నిఫ్టీ50 కంపెనీల మొత్తం లాభంలో, టాప్-10 కంపెనీలదే దాదాపు 60% వాటా. ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్స్టా క్ మార్కెట్లో లిస్టయిన అతి పెద్ద కంపెనీగా మాత్రమే కాకుండా, లాభాల ఆర్జనలోనూ ముందంజలో ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ. 78,633 కోట్ల వార్షిక లాభంతో తొలి స్థానంలో నిలిచింది. దీని పాట్ ఆర్థిక ఏడాది 23లోని రూ. 73,646 నుంచి 7% పెరిగింది.అతి పెద్ద ప్రభుత్వ రంగ రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , లాభదాయకత విషయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ తర్వాత నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభం వార్షిక ప్రాతిపదికన 20 శాతం పెరిగి రూ. 68,138 కోట్లకు చేరుకుంది. అంతకుముందు ఏడాది లాభం రూ. 56,558 కోట్లు.మార్కెట్ క్యాప్ పరంగా భారతదేశంలో అతి పెద్ద బ్యాంక్గా కీర్తి గడించిన హెచ్డీఎఫ్సీ బ్యాంక్ , లాభాల విషయంలో మూడో స్థానంలో ఉంది. ఈ ప్రైవేట్ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరంలో రూ. 65,446 కోట్ల లాభాన్ని ఆర్జించింది, వార్షిక లాభం 42% పెరిగింది.ప్రభుత్వ చమురు సంస్థ ఆయిల్ %ఓ% నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ 31 మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ. 54,705 కోట్ల లాభాన్ని మిగిల్చుకుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం కంటే ఈ మొత్తం 61 శాతం ఎక్కువ కావడం విశేషం. లాభాల పరంగా, ఈ ప్రభుత్వ రంగ కంపెనీ భారత్లో నాలుగో అతి పెద్ద సంస్థ.దేశంలో అతి పెద్ద ఐటకంపెనీ %ఓ% రెండో అతి పెద్ద లిస్టెడ్ కంపెనీ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , లాభదాయక కంపెనీల లిస్ట్లో ఐదో ర్యాంక్ సాధించింది. టాటా గ్రూప్నకు చెందిన ఈ కీలక కంపెనీ పాట్ ఆర్థిక ఏడాది 24లో 9% పెరిగింది. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ. 46,099 కోట్ల లాభం గడించింది.ప్రైవేట్ రంగానికే చెందిన మరో పెద్ద రుణదాత ఐసీఐసీఐ బ్యాంక్ ), అత్యధిక లాభాలను ఆర్జించడంలో ఆరో స్థానంలో ఉంది. 2-23-24 ఆర్థిక సంవత్సరంలో ఐసీఐసీఐ బ్యాంక్కు వచ్చిన ప్రాఫిట్ రూ. 45,006 కోట్లు.గత ఆర్థిక సంవత్సరంలో రూ. 41,615 కోట్ల లాభాన్ని ఆర్జించిన ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీ ఇండియన్ ఆయిల్ ఈ లిస్ట్లో సెవెన్త్ ప్లేస్లో ఉంది. ఈ కంపెనీ లాభాలు, వార్షిక ప్రాతిపదికన, అత్యద్భుతంగా 284 శాతం పెరిగాయి.

## కేజ్రీవాల్‌కు బిగ్ షాక్.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ఢిల్లీ : ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైలులో అర్వింద్ కేజ్రీవాల్ ను సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసందే. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో శనివారం కేజ్రీవాల్ను హాజరు పరచడగా కోర్టు మూడు రోజుల సీబీఐ రిమాండ్ విధించింది.ఇవాళ్టితో మూడు రోజుల సీబీఐ రిమాండ్ ముగియటంతో అధికారులు మరోసారి కేజ్రీవాల్ను కోర్టులో హాజరుపరిచారు. విచారణ కోసం మరో రెండు వారాలు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును సీబీఐ కోరింది. దీంతో కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. జూలై 12 వరకు కేజ్రీవాల్ రిమాండ్ కొనసాగనుంది.



## సరిహద్దులో పాక్ సైన్యం కాల్పులు.. ధీటుగా సమాధానమిచ్చిన భారత ఆర్మీ

జమ్మూ: సరిహద్దులో పాకిస్తాన్ మరోసారి దుశ్చర్యకు ఒడిగట్టింది. జమ్మూకాశ్మీర్లోని పూంచ్జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు వెంబడి శుక్రవారం రాత్ర పాక్సైన్యం కాల్పులకు దిగింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది.

క్రిష్టఘాటి సెక్టార్ వద్ద సరిహద్దు వద్ద భారత్వైపు నుంచి ఎలాంటి చర్యలు లేకుండానే పాక్ సైన్యం కాల్పులకు దిగినట్లు తెలుస్తోంది.

పాక్ సైన్యం జరిపిన ఈ కాల్పులకు భారత సైన్యం ధీటుగా సమాధానమిచ్చినట్లు సమాచారం. సరిహద్దు వెంట చొరబాటుదారు లను పంపే సమయంలో దృష్టిని మరల్చ డానికే పాక్ సైన్యం కాల్పులకు పాల్పడినట్లు చెబుతున్నారు. దీంతో చొరబాట్లను అడ్డుకోవడానికి సైన్యం అప్రమత్తమైంది.



# మాకు ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందే



డిల్లీ: కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న నీతీశ్కు మార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీ మోదీ సర్కారుకు గట్టి

● కేంద్రానికి బీహార్ సిఎం నీతీశ్ కుమార్ మెలిక ● పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం తేవాలి ● పార్టీ సమావేశంలో కీలక తీర్మానానికి ఆమోదం ● అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయడం కోసమే హెూదా అంశం

మెలిక పెట్టింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా కాకముందే తమ డిమాండ్లకు తెరతీసింది. తమ రాష్ట్రం బిహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని అడిగింది. ఈమేరకు పార్టీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసింది.

జనతాదళ్ (యునైటెడ్) జాతీయ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఇందులో బిహార్కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకొచ్చిన తీర్మానాన్ని పార్టీ ఆమోదించింది. దీంతోపాటు ప్రశ్నపత్రాల లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్లో ప్రత్యేక, కఠినచట్టం చేయాలని కోరింది.

బిహార్కు ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని రాష్ట్ర కేబినెట్ గతేడాది నవంబరులో ఆమోదించింది. అయితే, అప్పటికి నీతీశ్ కుమార్.. ఆర్జేడీ, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. ఈ ఏడాది జనవరిలో ఈ కూటమికి గుడ్బై చెప్పిన సీఎం.. మళ్లీ భాజపా గూటికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా మారారు. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా జేడీయూ ఉంది. ఈ క్రమంలోనే ప్రత్యేక హోదా అంశాన్ని నీతీశ్ పార్టీ తాజాగా లేవనెత్తడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం అనంతరం జేడీయూ సీనియర్ నేత ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. బిహార్కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీ కాదు. రాష్ట్ర వృాఎద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ అని అన్నారు. ఇక, ఇదే సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సీనియర్ నేత సంజాను ఎన్నుకొన్నారు.

# డీఎస్ చివరి కోరిక తీరింది..

● భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా..
● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు..



హైదరాబాద్... డీఎస్ భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా కప్పి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టాలని సీఎం రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఆయన పార్థివదేహాన్ని తన సొంత ఊరు నిజామాబాద్ కు తరలిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత డీ శ్రీనివాస్ శనివారం తెల్లవారి 3 గంటలకు మరణించారు. గుండెపోటుతో మృాఎతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డి. శ్రీనివాస్ అంత్యక్రియల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం డీఎస్ కు నివాళి అర్పించేందుకు రాలేకపోతున్నారు. అయితే ఆదివారం నిజామాబాద్ వెళ్లి మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులు అర్పించనున్నారు. అయితే ఈ క్రమంలోనే డిఎస్ పార్థివదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పాలని నిర్ణయించారు ఆపార్టీ పెద్దలు. పీసీసీ తరవున మాజీ పీసీసీ చీఫ్ డీఎస్ భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా కప్పారు.

కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థివదేహంపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ కాంగ్రెస్ జెండా కప్పి గౌరవించారు. కాంగ్రెస్ కండువా కప్పగానే ఆయన స్నేహితులు, దగ్గరి వారు డీఎస్ చివరి కోరిక తీరిందని సంతృాఎప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిఎస్ పార్థివదేహాన్ని నిజామాబాద్ తలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ స్వయంగా వెళ్లి కాంగ్రెస్ సీనియర్ నేత డీఎస్కు నివాళులు అర్పించనున్నారు. ఆతరువాత అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన భౌతికకాయంపై జండా కప్పిన తరువాత పోలీసుల గౌరవవందనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో డీఎస్ పార్థివదేహాన్ని నిజామాబాద్ కు తరలిస్తున్నారు. అందులో రాష్ట్ర మంత్రులతో పాటు డీఎస్ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు.

# ఎమర్జెన్సీ అంశం ఇప్పుడెందుకు?

● లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు సరికాదు ● స్థాయికి తగ్గట్టు స్పీకర్ మాట్లాడాలి ● అసందర్భంగా ఎమర్జెన్సీ గురించి మాటలెందుకు? ● ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మండిపాటు

ముంబయి: ఎమర్జెన్సీ అంశంపై లోక్సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. స్థాయికి తగినట్లు ఆయన సభలో మాట్లాడలేదని విమర్శలు గుప్పించారు. శనివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్న పవార్.. స్పీకర్పై ఈ వ్యాఖ్యలు చేశారు.

లోక్సభ స్పీకర్ పదవిలో ఉన్న ఓం బిర్లా అసందర్భంగా ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు. ఇది ఆయన స్థాయికి ఏమాత్రం తగదు. ఆ చీకటి అధ్యాయం ముగిసి 50 ఏళ్లు కావొస్తోంది. ప్రస్తుతం ఈ అంశాన్ని తెర మీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? రాజకీయంగా ఇలాంటి ప్రకటనలు చేయడం స్పీకర్ విధుల్లో భాగమా? ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు అని శరద్ పవార్ ప్రశ్నించారు.

లోక్సభలో ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్గాంధీని ఎన్నుకోవడాన్ని పవార్ స్వాగతించారు. రాహుల్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలరంటూ విశ్వాసం వ్యక్తంచేశారు. పార్లమెంట్లో భాజపాకు మెజారిటీ లేదనడంలో ఏ సందేహం లేదు. బిహార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు నీతీశ్కుమార్, చంద్రబాబు మద్దతు లేకుంటే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయేవారు. దీన్ని మోదీ సర్కార్ అంగీకరించకపోయినా.. దేశ ప్రజలకు వాస్తవమేంటో స్పష్టం అవుతోంది అని ఆరోపించారు.

రాష్ట్ర బడ్జెట్ ఓ వ్యూహం..



కాగా.. మహారాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టడంపై శరద్ పవార్ తీవ్ర విమర్శలు చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దృాఎష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలకు బడ్జెట్లో కేటాయింపులు లేవు. మన దగ్గర రూ.70 ఉన్నప్పుడు రూ.100 ఎలా ఖర్చు చేయగలమో ఆలోచించండి? అధికారం చేజిక్కించుకునేందుకు ఇదొక వ్యూహం మాత్రమే. ఈ బడ్జెట్ను స్వీకరించేందుకు ప్రజలు సిద్ధంగా లేరు అని పేర్కొన్నారు.



# పంచశీల ఒప్పందం భేష్..

● నెహ్రూ విధానాలపై చైనా అధ్యక్షుడి ప్రశంసలు ● సరిహద్దు వివాదానికి ముగింపుకు మార్గాలున్నాయి ● దేశాల మధ్య బలమైన సంబంధాలకు ప్రాథమిక నిబంధనలు చేర్చాం ● ప్రపంచ భద్రత కోసం గ్లోబల్ సెక్యూరిటీ ఇనిషియేటివ్ తెస్తాం ● చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

బీజింగ్: వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదానికి సంబంధించి భారత్తో ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత విదేశాంగ విధానంలో ప్రధానమైన పంచశీల ఒప్పందాన్ని ( ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలకడానికి ఆ ఐదు సూత్రాలు మెరుగ్గా పని చేస్తాయన్నారు. భారత్ – చైనా మధ్య కుదిరిన ఒప్పందాన్ని పంచశీల ఒప్పందానికి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిన్పింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఒప్పందం అనివార్యమైన చారిత్రక పరిణామం. శాంతి, అభివృాఎద్ధికి ఈ ఐదు సూత్రాలు సమాధానమిచ్చాయి. చైనా–భారత్, చైనా–మయన్మార్తో సంయుక్త ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా గత నాయకత్వం చేర్చింది. దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని సంయుక్తంగా పిలువునిచ్చింది అని జిన్పింగ్ గుర్తుచేశారు.

మొదట ఈ పంచశీల ఒప్పందం ఆసియాలో పుట్టింది. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. 1960ల్లో మొదలైన అలీనోద్యమానికీ ఈ ఐదు సూత్రాలు మార్గదర్శకంగా నిలిచాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈ సూత్రాలు ఓ ప్రమాణాన్ని నిర్దేశించాయి. వర్తమాన సంఘర్షణలను అంతం చేయడంలోనూ ఇవి ఉపయోగపడతాయి. ప్రపంచ భద్రత కోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ ఇనిషియేటివ్లోనూ ఈ విధానాలను అనుసరించాలనుకుంటున్నాం అని చైనా అధినేత వెల్లడించారు.

ఏంటీ పంచశీల ఒప్పందం..పొరుగు దేశాలకు సంబంధించి ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో భారత్ – చైనా మధ్య ఈ ఒప్పందం కుదిరింది. 1954లో ఇరు దేశాల అప్పటి ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ , చౌ–ఎన్లై దీనిపై సంతకాలు చేశారు. 1960లో నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయి.

**దీనిలోని అంశాలు:**

సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించడం.
ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం.
దాడులు, ఆక్రమణలకు దిగకపోవడం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం.అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృాఎషి చేయడం. పొరుగు దేశాలతో శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహించడం

## నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



ఖమ్మం... డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మంలో జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్ను ప్రారంభిస్తారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధీనగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధీనగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం 1.15గంటలకు చేరుకుంటారు. రూ. 30 కోట్లతో బోనకల్లు–అల్లపాడు– వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. భోజన విరామం ఆనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.

## రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లో కూలిన టెర్మినల్ షెల్టర్

గాంధీనగర్, జూన్ 29: భారీ వర్షం కారణంగా గుజరాత్లోని రాజ్కోట్ ఎయిర్పోర్ట్ టెర్మినల్కు బయటనున్న షెల్టర్ శనివారం కూలింది. ప్రయాణికులను పికప్, డ్రాప్ చేసే ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. అందుకు సంబంధించిన వీడియో మీడియాలో, సోషల్ మీడియాలో వైరలవుతుంది. భారీ వర్షం కారణంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని



ఎయిర్పోర్ట్లో టెర్మినల్–1 కూలింది.

ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా.. పలువురు గాయపడ్డిన విషయం విధితమే. దక్షిణ గుజరాత్లో తుపాన్ తీవ్రత ఉందని.. ఈ నేపథ్యంలో రానున్న అయిదు రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ విభాగం శనివారం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# వరంగల్‌ను మరో హైదరాబాద్ చేస్తాం



● ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డులను నిర్మిస్తాం ● భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హైదరాబాద్తో సమానంగా వరంగల్ ను అభివృాఎద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంతడ్డి కీలక హామీ ఇచ్చారు. ఈరోజు (శనివారం) వరంగల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృాఎద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలని సూచించారు. స్మార్ట్ సిటీ మిషన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృాఎద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ నగర అభివృాఎద్ధిపై ఇక నుంచి ప్రతీ 20 రోజులకోసారి ఇన్చార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. నగర అభివృాఎద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. వరంగల్లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని .. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆదేశించారు.

## జగిత్యాల కాంగ్రెస్‌లో
# చల్లారని ఆగ్రహ జ్వాలలు

### అధిష్టానం సర్ది చెప్పినా సర్దుమణగని వర్గపోరు




జగిత్యాల.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బీఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరడం ఆ పార్టీలో కల్లోలం సృాఎష్టించింది. తన ప్రత్యర్థిని కనీస సమాచారం లేకుండా పార్టీలో చేర్చుకోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అసంతృాఎప్తికి లోనయ్యారు. రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే చర్యలు తగవంటూ బహిరంగంగా అసంతృాఎప్తి వెళ్లగక్కారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటించారు.

జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు ప్రయత్నించారు. దీపాదాస్ మున్షి ఫోన్ లో మాట్లాడి ఆయనను శాంతిపజేసేందుకు ట్రై చేశారు. కానీ ఆయన ఆవేశం తగ్గలేదు. దీంతో పార్టీ హైకమాండ్ రంగంలోకి దిగింది. ఆయనని ఢిల్లీకి పిలిపించుకుని బుజ్జగించింది. అదే సమయంలో ఢిల్లీలో ఉన్న రేవంత్ సంజయ్ చేరికతో కొంత గందరగోళం నెలకొంది. కానీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ సమన్వయంతో అంతా సర్దుమణిగింది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేతల సలహాలు సూచనలతో పార్టీని ముందుకు నడిపిస్తామంటూ మీడియాకి చెప్పారు. ఇక ఢిల్లీలోని ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డి కలిసి బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. దీంతో వ్యవహారం చక్కబడింది అనుకున్నారు అంతా. కానీ వర్గపోరు మాత్రం సర్దుమణగలేదు.

ఇద్దరు నేతల అనుచరుల్లో అసంతృాఎప్త జ్వాలలు భగ్గుమంటూనే ఉన్నాయి. అధిష్టానం చర్చలతో జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ లు సైలెంట్ గా ఉన్నప్పటికీ వారి అనుచరులు రగిలిపోతూనే ఉన్నారు. విషయం ఏమిటంటే... జగిత్యాల అభివృాఎద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ లో చేరానని ఎమ్మెల్యే సంజయ్ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ ఆయన అనుచరులు శుభాకాంక్షలు తెలియజేస్తూ జగిత్యాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలకు పోటీగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరులు జగిత్యాల అంటే జీవన్ రెడ్డి... జీవన్ రెడ్డి అంటేనే జగిత్యాల అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

పోటాపోటీగా పట్టణంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన అనుచరులు తమ ఆధిపత్యాన్ని చాటుకునే పనిలో పడ్డారు.

ఎమ్మెల్యే అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో జీవన్ రెడ్డి ఫోటో, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే సంజయ్ ఫోటోలు పెట్టలేదు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇప్పుడు జగిత్యాలలో చర్చనీయాంశంగా మారాయి.

# టీ కాంగ్రెస్ సీనియర్ నేత డి శ్రీనివాస్ కన్నుమూత

● ఈ తరానికి ఎంపీ అర్వింద్ తండ్రిగా సుపరిచితుడు ● గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలక నేతల్లో ఒకరు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన తెలంగాణ కాంగ్రెస్ నేత ధర్మపురి శ్రీనివాస్ ఈ తెల్లవారుజామున హైదరాబాద్ లో కన్నుమూశారు. వివిధ పదవుల్ని అలంకరించిన ఆయన గడిచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉదయం (శనివారం) మూడు గంటల వేళలో గుండెపోటుతో చనిపోయినట్లుగా కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన కుమారుల్లో ఒకరు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్. ఈ తరానికి ఎంపీ అర్వింద్ తండ్రిగా సుపరిచితుడు కానీ.. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలక నేతల్లో ఒకరు. నిజామాబాద్ జిల్లాకు చెందిన డి శ్రీనివాస్ అలియాస్ డీఎస్ కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న వేళలో మంత్రిగా వ్యవహరించారు. పీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు. రాష్ట విభజన అనంతరం 2015లో అప్పటి టీఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ లో చేరిన ఆయన రాజ్యసభకు ఎంపికయ్యారు. ఆ తర్వాత కొంతకాలానికి సొంతగూటికి (కాంగ్రెస్) వచ్చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు. పెద్దబ్బాయి డి సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్ గా వ్యవహరిస్తే..చిన్నకొడుకు ధర్మపురి అర్వింద్ బీజేపీ ఎంపీగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. డీఎస్ బ్యాక్ గ్రౌండ్ కు వెళితే.. ఆయన 1948 సెప్టెంబరు 27న జన్మించారు. నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. 1989లో తొలిసారి కాంగ్రెస్ పార్టీ తరవున బరిలోకి దిగారు. నిజామాబాద్ అర్బన్ నుంచి తొలిసారి అసెంబ్లీకి పోటీ చేసి గెలుపొందారు. 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచారు. 1989 –1994 వరకు గ్రామీణాభివ్రద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా వ్యవహరించారు. 2004లో మరోసారి విజయం సాధించిన ఆయన వైఎస్ సర్కారులో మంత్రిగా వ్యవహరించారు. 2004, చ2009 ఎన్నికల వేళలో ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. 2004లో టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ పొత్తు విషయంలో కీలకంగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటం కోసం తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవటంలోనూ.. ఆ పార్టీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసే అంశంలోనూ కీరోల్ ప్లే చేశారు. అంచనాలకు తగ్గట్లే కాంగ్రెస్ అధికారంలోకి రావటం.. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం.. ఆ సర్కారులో మంత్రిగా వ్యవహరించారు. వైఎస్ తో వ్యక్తిగతంగా పొసగనప్పటికి.. గుంభనంగా ఉంటూ తనదైన శైలిలో విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ అధినాయకత్వంతో మంచి సంబంధాలు ఉండేవి. గాంధీ కుటుంబానికి వీర విధేయుడిగా ఆయనకు పేరుంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు పలువురితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. జైపాల్ రెడ్డి.. కాసు

**ధర్మపురి శ్రీనివాస్ మృతికి ప్రధాని సంతాపం**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ మృాఎతి తనను ఎంతగానో కలచివేసిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన మృాఎతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీఎస్ మృాఎతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలువుతున్నారు.



బ్రహ్మానందరెడ్డి.. కోట్ల విజయభాస్కర్ రెడ్డి.. మర్రి చెన్నారెడ్డి.. నేదురమల్లి జనార్దన్ రెడ్డి ఇలా సీనియర్లతో సన్నిహితంగా ఉండేవారు. 2013 –2015 మధ్యలో ఎమ్మెల్సీగా వ్యవహరించిన ఆయన.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మండలిలో విపక్ష నేతగా ఉన్నారు. రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశంలభించకపోవటంతో 2015లో కాంగ్రెస్ కు రాజీనామా చేసి గులాబీ కారును ఎక్కేశారు. టీఆర్ఎస్ తీర్థం స్వీకరించారు. 2016–22 మధ్య వరకు టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించిన ఆయన.. ఆ పదవిలో ఉన్నప్పుడు కేసీఆర్ తో విభేదించి తిరిగి కాంగ్రెస్ కు వచ్చేశారు. డీఎస్ మరణంపై కాంగ్రెస్ నేతలు పలువురు తమ సంతాపాన్ని తెలియజేశారు. కాంగ్రెస్కు వీర విదేయుడైన డీఎస్ కు భిన్నంగా ఆయన చిన్న కొడుకు బీజేపీతో మమేకం కావటం.. రెండుసార్లు బీజేపీ ఎంపీగా గెలుపొందటం గమనార్హం.

# మోడీని, బీజేపీని ఓడించాలని అంతర్జాతీయ శక్తులు కుట్ర చేశాయి: కిషన్ రెడ్డి



● సికింద్రాబాద్ పరిధిలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయని ఆగ్రహం ● నాంపల్లిలో కాంగ్రెస్ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపణ ● నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని వ్యాఖ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీని, బీజేపీని ఓడించాలని దేశవ్యాప్తంగా అంతర్జాతీయ శక్తులు కుట్రలు పన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ విజయం కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయని కాంగ్రెస్, మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. జూబ్లీహిల్స్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకి మెజార్టీ రాలేదన్నారు. నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపించారు. అందుకే, నాంపల్లి లో కాంగ్రెస్ ప్రచారమే నిర్వహించలేదన్నారు.నాంపల్లిలో బీజేపీకి ఏకంగా 62 వేల ఓట్లు తగ్గాయని... అయినప్పటికీ ప్రజామద్దతుతో భారీ విజ యం సాధించామన్నారు. ప్రధాని మోదీని ప్రపంచ దేశాధినేతలు ఆదరిస్తున్నా రన్నారు. వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో దేశ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది తామే అన్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో డిప్యూటీ సీఎం పవన్

### ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న పవన్ కళ్యాణ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లాలోని కొండగట్టు క్షేత్రం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పవన్ కళ్యాణ్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం అందించారు. జనసేన అధినేత పవన్కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గన వెళ్లారు.. మధ్యాహ్నం కొండగట్టుకు చేరుకున్న పవన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లాలోని కొండగట్టు క్షేత్రం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పవన్ కళ్యాణ్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం అందించారు. జనసేన అధినేత పవన్కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గన వెళ్లారు.. మధ్యాహ్నం కొండగట్టుకు చేరుకున్న పవన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వారాహి విజయ యాత్రకు ముందు వారాహి వాహనానికి కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపులు కట్టిన విషయం విదితమే. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం అనంతరం తెలంగాణ, జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారాహి విజయ యాత్రకు ముందు వారాహి వాహనానికి కొండగట్టులో ప్రత్యేక



పూజలు నిర్వహించి ముడుపులు కట్టిన విషయం విదితమే. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం అనంతరం తెలంగాణ, జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# డి శ్రీనివాస్ మృతి పట్ల సీఎం రేవంత్ సంతాపం

### కాంగ్రెస్ పార్టీకి సుధీర్ఘ సేవలందించారన్న సీఎం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మాజీ ఎంపీ మృతిపట్ల సీఎం దిగ్భ్రాంతి

ఆదిలాబాద్ మాజీ ఎంపీ, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రమేష్ రాథోడ్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో ఆయన తన ప్రత్యేక ముద్ర వేశారని, తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణ అవసరాల మేరకే ఛత్తీస్‌గడ్‌తో అవగాహన ఒప్పందం

### జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు జగదీశ్‌రెడ్డి లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రత్యేక రాష్ట్ర అనంతరం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్గఢ్తో అప్పటి ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని మాజీ విద్యుత్శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ్శ్రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్కు ఆయన శనివారం లేఖ రాశారు. 2003లో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం.. పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడి ఒప్పందాలు జరిగాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడిందని.. ఎలాంటి నష్టం జరుగలేదని స్పష్టం చేశారు. నాటి చట్టాలకు, నిబంధనలకు లోబడి భద్రాద్రి విద్యుత్ కేంద్రాన్ని సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించినట్లు పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్ఈఎల్ ముందుకు రావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా నల్గొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఒక అంశంపై విచారణ జరిగినప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన వారందరినీ విచారించాలన్నారు. కానీ, కొంతమందిని మాత్రమే విచారించి మీడియా సమావేశంలో మాట్లాడడం బాధాకరమన్నారు. ఇలా చేయడం ద్వారా, తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లే అవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వివిధ ప్రాజెక్టుల నిర్మాణం, ఛత్తీస్గఢ్తో విద్యుత్ కొనుగోలు, పీజీసీఐఎల్ లైన్లో వాటా కొనుగోలు ఒప్పందాలు, నిబంధనల ప్రకారం జరిగాయా? ప్రభుత్వ ఖజానాకు ఏమైనా నష్టం జరిగిందా? అనే విషయాలపై విచారణ జరువుతున్న కమిషన్కు అందిన సమాచారాన్ని, తనకు తెలిసిన విషయాలు, అభిప్రాయాలను తెలిపేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ మంత్రి డీఎస్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం



తెలంగాణ బ్యూరోప్రతినిధి మాజీ మంత్రి డి శ్రీనివాస్ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు శనివారం తెల్లవారుజామున 3 గంటలకు హైదరాబాద్లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 2004, 2009లో మంత్రిగా సేవలందించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. ఆయన పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నసమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అంతా ఆయనను డీఎస్ అని పిలిచేవారు. ప్రస్తుతం ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్లోని ఆయన ఇంట్లోనే ఉంచారు. సాయంత్రం నిజామాబాద్ ప్రగతినగర్లోని ఆయన నివాసానికి పార్థీవదేహాన్ని తరలించనున్నారు. డీఎస్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో.. అప్రూవర్‌గా కవిత?

● జులై 7 వరకు జ్యుడీషియల్ కస్టడీలోనే బిఆర్ఎస్ నేత ● ఇప్పటికే జైల్లో ఉండి వందరోజులు పూర్తి
● మానసికంగా మరింత ఆందోళనకు గురి అవుతున్నకవిత ● బెయిల్ రావడం డౌటే అని చెపుతున్న న్యాయనిపుణులు
● బెయిల్ కోసం కవిత అప్రూవర్‌గా మారొచ్చన్న సన్నిహితులు

ఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్ అయిన సంగతి అందరికి తెలిసిందే.. అయితే ఇటీవల జ్యుడీషియల్ కస్టడీని జులై 7 వరకు పొడిగిస్తూ రౌస్ రెవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్లో కవిత అప్రూవర్గా మారే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. –

ఇప్పటికే ఆమె జైల్లో ఉండి వందరోజులు దాటింది. జైల్లో మగ్గిపోవాల్సి రావడంతో కవిత ఉక్కిరిబిక్కిరవుతున్నట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల తీరుపైనా ఆమె ఆగ్రహంతో ఉన్నారట. తన పిల్లలకు దూరంగా ఉండాల్సి రావడం, పైగా ఎవరూ పట్టించుకోవడం లేదన్న బాధలో కవిత ఉన్నట్టు తెలుస్తోంది. తన తండ్రి కేసీఆర్ కూడా ఇప్పటివరకు కవితను పరామర్శించలేదు.

దీంతో ఆమె మరింత మానసికంగా ఆందోళనకు గురి అవుతున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్.. తీహార్‌కు రెండు సార్లు వెళ్లి కలిశారు. రీసెంట్ గా హరీశ్ రావు కవితను జైల్లో కలిసి నచ్చజెప్పారు.

ఇప్పట్లో బెయిల్ రావడం డౌటే అని లీగల్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అప్రూవర్‌గా మారితే వెంటనే బెయిల్ రావొచ్చన్న వాదన వినిపిస్తోంది.



దాంతో బెయిల్ కోసం కవిత అప్రూవర్‌గా మారొచ్చని సన్నిహితులు చెబుతున్నారు.

# మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత



తెలంగాణ బ్యూరోప్రతినిధి బీజేపీ నేత, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. శనివారం ఉదయం ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆయన మరణించారు. శుక్రవారం రాత్ర రమేష్ రాథోడ్ అనారోగ్యానికి గురయ్యారు.

దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. అయితే శనివారం ఉదయం మెరుగైన వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయన్ని హైదరాబాద్కు తరలించారు. ఆ క్రమంలో ఆయన మృతి చెందారు. ఖానాపూర్ ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్గానే కాకుండా లోక్సభ సభ్యుడిగా రమేష్ రాథోడ్ పని చేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో రమేశ్ రాథోడ్ కీలక నేతగా పని చేశారు. ఆయన స్వస్థలం నార్నూర్ మండలం తాడిహాత్నూర్.

## విజయవాడ-జగదల్పూర్

# హైవేలో మార్పులు కోరాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: విజయవాడ-జగదల్పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రహదారుల నిర్మాణంలో కేంద్రానికి పలు ప్రతిపాదనలు పెట్టినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తునందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరాం. ఖమ్మం చుట్టూ రింగడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశాం. గత ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేక రింగడ్డును పక్కన పెట్టేసింది. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం వరకు.. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకి ప్రతిపాదనలు పంపించాం అని మంత్రి తెలిపారు. కోదాడ-ఖమ్మం మధ్య రూ.1.039 కోట్లతో నిర్మించిన 32 కి.మీ రహదారి ఆగస్టు 30 కల్లా అందుబాటులోకి వస్తుందన్నారు. ఖమ్మం-కొరివి మధ్య రూ.445 కోట్లతో 37 కి.మీ రహదారి నిర్మాణానికి గతంలోనే అనుమతులిచ్చామని తెలిపారు. దీని నిర్మాణానికి మరో రెండేళ్లు పడుతుందని వెల్లడించారు.

## చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ : కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిదధి : చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్థంతి కార్యక్రమంలోవారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాయిచంద్ మరణించి ఏడాది అవుతుందంటే ఎవరం నమ్మలేక పోతున్నాం. తన మాటతో, పాటతో అద్భుతమైన వాగ్దాటితో తెలంగాణ ప్రజలను ఉర్రూతలూగించిన అద్భుత కళాకారుడు సాయిచంద్. మన అందరి అవ్వడు.. చిరకాలం మా గుండెల్లో నిలిచపోయే తమ్ముడు. భవిష్యత్లో సాయి కుటుంబం కోసం ఎల్లవేళలా పార్టీ తరవున ఆ కుటుంబానికి అండగా ఉంటాం. ఆనాటి నుంచి నేటి వరకు ఎలా అండగా ఉన్నామో భవిష్యత్లో కూడా ఉంటాం. సాయి జ్ఞాపకార్థం పాటల సీడీలు, సంకలనాలు, పుస్తకాలు తీసుకొచ్చిన సోదరులకు అభినందనలు. తమ్ముడి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని కోరుకుంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# నిరుద్యోగులకు అండగా బిజెపి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి, అధికార ప్రతినిధి రాని రుద్రమలు హామీ ఇచ్చారు. తెలంగాణ లో జాబ్ క్యాలెండర్ విడుదల కోసం గత కొన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న నిరుద్యోగ జేఏసీ నాయకుడు మోతీలాల్ నాయక్ ను గాంధీ ఆసుపత్రిలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి అధికార ప్రతినిధి రాని రుద్రమలు పరామర్శించారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి బిజెపి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని భరోసా ఇచ్చి , దీక్ష విరమించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి నాయకులు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.కల్వకుంట్ల కుటుంబం నాలుగు ఉద్యోగాలు తీసుకుంటే రేవంత్ రెడ్డి ఒక్కడే నాలుగు శాఖల మంత్రిగా నాలుగు ఉద్యోగాలు తీసుకుని నిరుద్యోగులను మాత్రం నిండా ముంచుతున్నారని విమర్శించారు.అమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోదరుడు మోతీలాల్ కు ఏదైనా హాని జరిగితే దానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వస్తదన్నారు..

ఒక్క జీవన్ రెడ్డి అలిగితే అయిదుగురు మంత్రులు వెళ్లారు. ఒక నిరుద్యోగి అమరణ దీక్ష చేస్తుంటే ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఎందుకు రాలేదు.

# జులై 31 వరకు ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు




తెలంగాణ బ్యూరోప్రతినిది : రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు గడువు పొడిగించింది. జులై 31వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. నిన్న టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సప్లిమెంటరీ ఫలితాల్లో పాసైన విద్యార్థుల కోసం ఫస్టియర్లో ప్రవేశాల గడువును పొడిగించారు. ఇక ఇంటర్లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్సైట్లో పొందుపరిచారు. ఆ జాబితా ఆధారంగా అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# డి. శ్రీనివాస్ మృతి పట్ల ప్రముఖుల సంతాపం



తెలంగాణ బ్యూరోప్రతినిధి తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న డి. శ్రీనివాస్ మంత్రిగా, ఎంపీగా తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. శ్రీనివాస్ ఎప్పుడూ హుందాగా రాజకీయాలు చేసేవారని....తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

డి. శ్రీనివాస్ మరణం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారన్నారు. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. డీఎస్ కుటుంబ సభ్యులకు మంత్రి తుమ్మల తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పోచారం శ్రీనివాస్ రెడ్డి..**

ఒక మంచి ఆత్మీయుడిని, అన్నడిని కోల్పోయానని పోచారం తెలిపారు. నిజామాబాద్ జిల్లాల్లో మాకు డీఎస్ పెద్ద దిక్కు అని పేర్కొన్నారు. డీఎస్ ఏ పార్టీలో ఉన్నా తనతో మాత్రం ఆప్యాయంగా ఉండేవాడని పేర్కొన్నారు. తనను ప్రేమగా శీను అని పిలిచేవాడన్నారు

**డీఎస్ అందించిన ప్రోత్సాహం మరవలేనుః కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

సీనియర్ రాజకీయ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. డి శ్రీనివాస్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. 2004-2009లో అసెంబ్లీలో వారందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ ఎంపీ అరవింద్కు, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**డీఎస్కు కేంద్రమంత్రి బండి సంజయ్ నివాళి**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకు పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో డీఎస్ అంత్యక్రియలు జరపనున్నది. అయితే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా నిజామాబాద్లోని డీఎస్ నివాసానికి చేరుకున్నారు. డీఎస్కు నివాళి అర్పించడంతోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ నివాసానికి వెళ్లనున్నారు. రమేశ్ రాథోడ్ భౌతిక కాయానికి బండి సంజయ్ నివాళి అర్పించనున్నారు.

### డీఎస్ అంత్యక్రియలకు సీఎం రేవంత్

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అయితే కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థీవదేహంపై పార్టీ కండువా, జెండా కప్పి కాంగ్రెస్ నేతలు గౌరవించారు. డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని ఆయన స్నేహితులు చెబుతున్నారు. కాగా.. డీఎస్కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నేడు ఆదివారం నిజామాబాద్లో డీ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని సొంత స్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు డీఎస్ పెద్ద కుమారుడు, నిజామాబాద్ మాజీ మేయర్ సంజయ్ తెలిపారు.అయితే రేవు డీఎస్ అంత్యక్రియల్లో సీఎం రేవంతడ్డి పాల్గొననున్నారు. రేవు నిజామాబాద్కు ముఖ్యమంత్రి రేవంత్ వెళ్లనున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు

### హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నుంచి బుధవారం వరకు బలమైన, స్థిరమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. వాయువ్య, పశ్చిమ మంధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవ ర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరం వద్ద వాయువ్య బంగాళాఖతంలో అల్పపీడనం ఏర్ప డిందని ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని వాతావరణ కేంద్రం పేర్కొంది.



# నువ్వా.. నేనా..!

## ట్రంప్ VS బైడెన్





**అగ్రరాజ్యమైన అమెరికాలో త్వరలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు సిట్టింగ్ ప్రెసిడెంట్ జో బైడెన్‌ల నడుమ హొరా హొరీ పోరు జరగనుంది. ఈ క్రమంలోనే ప్రముఖ మీడియా సంస్థ సిఎన్ఎన్ నిర్వహించిన చర్చలో ఇరువురు నేతల నడుమ అబార్షన్, ఇమ్మిగ్రేషన్, విదేశాంగ విధానం, ద్రవ్యోల్బణం మరియు మరిన్నింటిపై మాటల యుద్ధం జరిగింది. ప్రెసిడెంట్ జో బైడెన్ బొంగురుమైన స్వరంతో వణుకుతున్న, ఆగిపోయిన ప్రదర్శనను అందించారు. రిపబ్లికన్ ప్రత్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బైడెన్‌పై వరుస దాడులతో విరుచుకుపడ్డారు. చర్చలో వ్యక్తిగత దూషణలకు కూడా తగ్గక పోవటం విశేషంగానే చెప్పాలి. ఈ చర్చా కార్యక్రమం ఎలా జరిగిందంటే....**



‘ఆర్థిక వ్యవస్థను
### గాడిలో పెట్టా’

అమెరికా అధ్యక్ష పదవి నుంచి ట్రంప్ వైదొలిగినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ప్రస్తుతం తాము దాన్ని గాడిలో పెట్టామని జో బైడెన్ డిబెట్లో తెలిపారు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు ఇన్సులిన్ ధర 35 డాలర్లు ఉండగా తమ హయాంలో 15డాలర్లకు తగ్గించామని చెప్పుకొచ్చారు. కాగా బైడెన్ను డొనాల్డ్ ట్రంప్ ఫిర్యాదుదారుడిగా అభివర్ణించారు. దేశం మొత్తం ఆయన వల్ల ఇబ్బంది పడుతోందని ఆరోపించారు.
దేశ ప్రజలు, విదేశీ నాయకులు కూడా బైడెన్ను గౌరవించరని విమర్శించారు. మరోవైపు, బైడెన్ కొడుకు విషయంలో ట్రంప్ మాటల దాడి చేశారు. గన్స్, డ్రగ్స్ విషయంలో బైడెన్ తన కుమారుడిని కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. చివరికి అతడిని అరెస్ట్ కాకుండా కాపాడుకున్నారని ఆరోపించారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ దేశ చరిత్రలో చీకటి రోజుగా డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

ప్రపంచవ్యాప్తంగా పలువురి దృష్టిని ఆకర్షించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ల చర్చ ఊహించినట్లే వాడీవేడిగా జరిగింది. అధ్యక్షుడు జోబైడెన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన సంవాదం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇటీవలి కాలంలో అమెరికాలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన గర్భవిచ్ఛిత్తి సహా పలు అంశాలు జరిగిన వారి సంవాదంలో ప్రస్తావనకు వచ్చాయి. వాటిపై ఇరువురు నేతలు పరస్పరం ఆరోపణలు, విమర్శలు గుప్పించుకున్నారు. మరికొద్ది నెలల్లో అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న వేళ కీలక పరిణామం జరిగింది. వలస విధానం, ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ కల్పనపై ప్రశ్నలు సంధించుకుని పరస్పరం విమర్శించుకున్నారు. ఒకరినొకరు అబద్దాలుకోరుగా అభివర్ణించుకున్నారు. 90 నిమిషాల పాటు జరిగిన ఈ డిబేట్లో నువ్వా -నేనా అన్నట్లు వాదించుకున్నారు. . ఈ చర్చ సమయంలో బైడెన్ పలుమార్లు తడబాటుకు గురైన తీరు స్వపక్షం డెమోక్రాటిక్ పార్టీలో ఆందోళన కలిగిస్తోంది.

### నాకంటే మూడేళ్లే చిన్న: బైడెన్

తన వయోభారం గురించి ప్రస్తుతం చర్చ అనవసరమని బైడెన్ (81) పేర్కొన్నారు. ట్రంప్ (78) తన కంటే మూడేళ్లు మాత్రమే చిన్న అని గుర్తుచేశారు. మరోవైపు- బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ విషయంలో ట్రంప్ మాటల దాడి చేశారు. తుపాకులు, మాదకద్రవ్యాల వ్యవహారాల్లో కుమారుడిని కాపాడుకునేందుకు బైడెన్ అనేక ప్రయత్నాలు చేశారని, చివరికి ఆయన అరెస్టు కాకుండా కాపాడుకున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన వయసును ఉద్దేశించి బైడెన్ స్పందించారు. “అవును నేను యువకుడిని కాదని నాకు తెలుసు. గతంలో మాదిరిగా చలాకీగా నడవలేను. అప్పటిలా స్పష్టంగా మాట్లాడలేను. మునుపటి మాదిరిగా చర్చించలేకపోవచ్చు. కానీ నాకు నిజం ఎలా చెప్పాలో తెలుసు. నా పనిని సక్రమంగా ఎలా చేయాలో తెలుసు. ఎవరైనా కిందపడిపోయినప్పుడు.. తిరిగి మళ్లీ పైకి లేస్తారు. అధ్యక్ష పదవిని నేను నిర్వర్తించగలనని మనస్ఫూర్తిగా నమ్మాను కాబట్టే మళ్లీ పోటీలో ఉన్నా” అని తన డిబేట్పై వస్తోన్న విమర్శలకు అధ్యక్షుడు ఇలా బదులిచ్చారు.



### గర్భవిచ్ఛిత్తిపై..

అమెరికాలో గర్భవిచ్ఛిత్తిపై నిషేధాన్ని బైడెన్ తప్పుబట్టారు. ఆ ప్రక్రియను అనుమతిస్తూ ‘రో వర్సెస్ వేడ్’ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు మద్దతిస్తున్నట్లు చెప్పారు. మహిళల ఆరోగ్యం గురించి వైద్యులు నిర్ణయాలు తీసుకోవాలని, రాజకీయ నాయకులు కాదని వ్యాఖ్యానించారు. గర్భవిచ్ఛిత్తి అంశాన్ని ఆయా రాష్ట్రాలకే వదిలేయాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

### విదేశాంగ విధానాలపై..

బైడెన్ సర్కారు లోపభూయిష్ట విదేశాంగ విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ విమర్శించారు. అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ అత్యంత ఘోరంగా సాగిందంటూ దుయ్యబట్టారు. గౌరవప్రదంగా సైనికులు ఆ దేశం నుంచి బయటకు వచ్చేలా తాను ఏర్పాట్లు చేశానని తెలిపారు. కానీ వాటిని అమల్లో పెట్టడంలో బైడెన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బైడెన్ స్పందిస్తూ.. ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్గాన్ సామాన్య పౌరులను చంపారని ఆరోపించారు. దానిపై ట్రంప్ చర్యలు తీసుకోకపోగా.. అఫ్గాన్లో మరణించిన అమెరికా సైనికులను దుర్భాషలాడారంటూ మండిపడ్డారు. ఇరాక్లో యుద్ధంలో పోరాడి, తర్వాత మెదడు క్యాన్సర్తో మరణించిన తన కుమారుడు బ్యూ బైడెన్ను ఆయన గుర్తుచేసుకున్నారు.

### ఫలితాలను అంగీకరించడంపై..

గత ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం అమెరికాలో క్యాపిటల్ హిల్పై దాడి సహా పలు ఉద్రిక్తతలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో- ‘ఈసారి ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తారా?’ అని సంవాద నిర్వాహకులు అడిగిన ఓ ప్రశ్నకు ట్రంప్ నేరుగా స్పందించలేదు. ఎన్నికలు చట్టప్రకారం, న్యాయంగా జరిగితే అంగీకరిస్తానని పేర్కొన్నారు. బైడెన్ స్పందిస్తూ.. ఈసారీ ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయినా ఆయన దాన్ని అంగీకరిస్తారని తాను అనుకోవడం లేదని చెప్పారు.

### నాటో నుంచి వైదొలగాలనుకుంటున్నారు

ట్రంప్నకు అమెరికా ప్రజాస్వామ్యంపై సరైన అవగాహన లేదని బైడెన్ విమర్శించారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదని ఆరోపించారు. నాటో నుంచి అమెరికా వైదొలగాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పారు. మరోవైపు, తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో విదేశాల్లో ఉన్న అల్ బాగ్దాదీ, సులేమానీ వంటి ఉగ్రవాదులను హతమార్చామని ట్రంప్ తెలిపారు. ఇప్పుడు ముష్కరులు అమెరికాలోకి ప్రవేశించి అమెరికన్ల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

### ‘ద్రవ్యోల్బణం, ఉద్యోగాల కల్పనలో బైడెన్ ఫెయిల్’

అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాల కల్పన విషయంలో బైడెన్ ప్రభుత్వంపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఈ విషయంలో బైడెన్ విఫలమయ్యారని ఆరోపించారు. అందుకు బైడెన్ సైతం ధీటుగా బదులిచ్చారు. ట్రంప్, తన హయాంలో సంపన్నులకు ప్రాధాన్యం ఇచ్చారని, ఫ్రీఫాల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను తనకు అందించారని బైడెన్ ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి తర్వాత తన హయాంలో ఉద్యోగాలు బాగా పెరిగాయని అధ్యక్షుడు జో బిడెన్ తెలిపారు. అబార్షన్ల విషయంలో రో వర్సెస్ వేడ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మద్దతిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం గురించి వైద్యులు నిర్ణయాలు తీసుకోవాలని, రాజకీయ నాయకులు కాదని అభిప్రాయపడ్డారు.

### అలా జరిగితే ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తా : ట్రంప్

2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తారా? అన్న ప్రశ్నకు డొనాల్డ్ ట్రంప్ నేరుగా స్పందించలేదు. న్యాయపరంగా, చట్టపరంగా ఎన్నికలు జరిగితే అంగీకరిస్తానని పేర్కొన్నారు.
ఈ ప్రశ్నకు బైడెన్ స్పందిస్తూ 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయా రని అన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కోర్టుల్లో అప్పీలు చేసుకున్నా రని, ఆ పిటిషన్లకు ఎలాంటి అర్హత లేదనే, ఏ న్యాయస్థానాలు గుర్తించ లేదని ఎద్దేవా చేశారు. 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మళ్లీ ఓడిపోయినా ఆయన దాన్ని అంగీకరిస్తారని తాను అనుకోవడం లేదని చెప్పారు.



### పరస్పర విమర్శలు

చర్చ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్ చాలా దూకుడుగా కనిపించారు. 90 నిమిషాల చర్చలో ట్రంప్ చాలా వాదనలు చేశారు. ఈ క్రమంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ద్రవ్యోల్బణం సహా పలు అంశాలపై ఇద్దరు నేతలు ఆరోపణలు చేసుకున్నారు. బైడెన్ . ట్రంప్ను నేరస్తుడని, అబద్ధాలకోరు, అసమర్థుడని పేర్కొన్నారు. స్పందించిన ట్రంప్.. బైడెన్ కుమారుడిని క్రిమినల్ అని అభివర్ణించారు. బైడెన్ మాట్లాడుతున్న క్రమంలో తడబడినప్పుడు, ఆయన ఆరోగ్యం, పెరుగుతున్న వయస్సు కారణంగా ఏం చెబుతున్నాడో అర్థం చేసుకోలేకపోతున్నారని ట్రంప్ పేర్కొన్నారు.

### యుద్ధం ఆపలేదు సరికదా పెంచారు

డొనాల్డ్ ట్రంప్ కు అమెరికా ప్రజాస్వామ్యంపై అవగాహన లేదని జో బైడెన్ విమర్శించారు. ట్రంప్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనికే తెలియట్లేదని ఆరోపించారు. నాటో నుంచి అమెరికా వైదొలగాలని ఆయన కోరుకుంటున్నారని అన్నారు. మరోవైపు, తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో విదేశాల్లో ఉన్న అల్ బాగ్దాదీ, సులేమానీ వంటి టెర్రరిస్టులను ఉగ్రవాదులను హతమార్చామని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధాన్ని ఆపడంలో బైడెన్ ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. బైడెన్ యుద్ధాన్ని ఆపడానికి బదులుగా దానిని పెంచడానికి పనిచేశారని వ్యాఖ్యానించారు. తాను దేశానికి అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఈ యుద్ధం జరిగేది కాదని ట్రంప్ తెలిపారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధ నేరస్తుడని, రష్యాను సోవియట్ సమాజంగా మార్చాలనుకుంటున్నారని వెల్లడించారు. మరోవైపు మాజీ అధ్యక్షుడు, స్వపక్ష నేత బరాక్ ఒబామా ఆయనకు అండగా నిలిచారు. “చర్చలు సరిగా జరగని రోజులు ఉంటాయి. అయితే నన్ను నమ్మండి. సాధారణ ప్రజల కోసం జీవితమంతా పోరాడిన వ్యక్తికి (బైడెన్), తన గురించి మాత్రమే పట్టించుకునే వ్యక్తి (ట్రంప్ను ఉద్దేశిస్తూ)కి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకరు నిజం చెప్పే వ్యక్తి- మరొకరు సొంత ప్రయోజనాల కోసం అబద్ధాలు చెప్పే వ్యక్తి.. ఈ ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవడం కోసం జరుగుతున్న ఎన్నికలివి. ఒక్క డిబేట్ దానిని నిర్ణయించలేదు” అని మద్దతుగా నిలిచారు.

### ఎఫైర్‌లు బోలెడున్నాయి

ఇంకా జో బైడెన్ ట్రంప్నకు అడల్ట్ స్టార్తో ఎఫైర్ ఉందని ఆరోపించారు. బైడెన్ ఆరోపణలను ట్రంప్ ఖండించారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ కేసులో ఇరికించారని అన్నారు. బైడెన్ అధ్యక్ష పదవీకాలం అమెరికా చరిత్రలోనే అత్యంత నీచమైన కాలమని ట్రంప్ ఎద్దేవా చేశారు. ఇక క్యాపిటల్ హిల్ అల్లర్ల విషయంలో ట్రంప్ను బైడెన్ నిందించారు. ట్రంప్ ఈ కేసులో దోషి అని వ్యాఖ్యానించారు. ఈ విధంగా ఇద్దరు నేతలు అనేక ఆరోపణలు చేసుకున్నారు. కానీ మొత్తం చర్చ సమయంలో జో బైడెన్ పొరపాట్లు చేయడం, మాట్లాడటానికి కొంచెం ఇబ్బంది పడినట్లుగా కనిపించింది. ఈ క్రమంలోనే మళ్లీ యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ అయ్యి, దేశాన్ని సవాళ్ల నుంచి రక్షిస్తానని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

### వలసదారులపై బైడెన్ వ్యాఖ్యలు

వలసదారుల ఉద్యోగాలను బైడెన్ సర్కార్ తొలగిస్తోందని డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అమెరికా నిలవడంలో విదేశీయులు కీలక పాత్ర పోషించారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు వలసదారులకు బైడెన్ గ్రహాంతరవాసులుగా అభివర్ణించారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సీఎన్ఎన్ పోల్లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ, చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. ఎన్నికలకు ఇంకా నాలుగు నెలలకుపైగా సమయం ఉన్నందున బైడెన్ను కాకుండా వేరే అభ్యర్థిని బరిలో దించే అవకాశాలపైనా డెమోక్రాట్లు చర్చించుకుంటున్నారు. అయితే తాను పోటీలో కొనసాగనున్నట్లు ట్రంప్తో సంవాదం అనంతరం బైడెన్ స్పష్టం చేశారు.





# రోహిత్ శర్మకు నేను వీరాభిమానిని

## ఫియర్ లెస్‌గా ఆడుతాడు: మహారాజ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించేందుకు అడుగుదూరంలో నిలిచాడు. గత 13 ఏళ్లగా భారత్ను ఊరిస్తున్న వరల్డ్కప్పు అందించేందుకు హిట్మ్యాన్ సిద్ధమయ్యాడు. టీ20 వరల్డ్కప్–2024 ఫైనల్ పోరులో బార్బోడస్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. అయితే ఈ టోర్నీలో రోహిత్ శర్మ కెప్టెన్గానే కాకుండా వ్యక్తిగత ప్రదర్శనలతో కూడా అదరగొడుతున్నాడు. ఈ మెగా ఈవెంట్లో రోహిత్ సారథ్యంలోని భారత్ జట్టు ఇప్పటివరకు అజేయంగా నిలిచింది. ఆడిన 7 మ్యాచ్లోనూ రోహిత్ సేన విజయం సాధించింది. సూపర్–8లో ఆసీస్పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన రోహిత్.. ఇంగ్లండ్తో సెమీస్లోనూ సత్తాచాటాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాతో ఫైనల్లోనూ రోహిత్ అదరగొట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మపై సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ప్రశంసల వర్షం కురిపించాడు. హిట్మ్యాన్కు తన పెద్ద అభిమానినని మహారాజ్ చెప్పుకొచ్చాడు. "నేను రోహిత్ శర్మకు వీరాభిమానిని. బ్యాటింగ్లో అతడు డేరింగ్ అండ్ డాషింగ్. బౌలర్లకు అతడంటే చాలా భయం. కెప్టెన్గా కూడా రోహిత్ అద్భుతం. అతడికి అత్యుత్తమ నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. గేమ్ను బాగా అర్థం చేసుకుంటాడు. జట్టులో పూర్తి స్వేచ్ఛను రోహిత్ ఇస్తాడు. ఆటగాళ్లను సపోర్ట్ చేసి వారిలో బెస్టు తీయడంలో రోహిత్ దిట్ట. ఫీల్డ్లో కూడా రోహిత్ చాలా వ్యూహాత్మకంగా ఉంటడాని" స్టార్ స్పోర్ట్స్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మహారాజ్ పేర్కొన్నాడు.





# జయహో భారత్

## ఉత్కంఠ పోరులో టీమిండియా విజయం..
## 17 ఏళ్ల నిరీక్షణకు తెర!




17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు టీమిండియా తెరదించింది. సంచలన ప్రదర్శనతో టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను సొంతం చేసుకుంది. సౌతాఫ్రికాతో శనివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో భారత్ 7 పరుగల తేడాతో గెలుపొందింది. జస్ప్రీత్ బుమ్రా(2/18) అసాధారణ ప్రదర్శన టీమిండియాను విజేతగా నిలబెట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(59 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 76) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. అక్షర్ పటేల్(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 47)కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్(2/23), అన్రిచ్ నోర్కియా(2/26) రెండేసి వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్, కగిసో రబడా తలో వికెట్ తీసారు.

అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సౌతాఫ్రికా.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 165 పరుగులు చేసి ఓటమిపాలైంది. హెన్రీచ్ క్లాసెన్(27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. క్వింటన్ డికాక్(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39), ట్రిస్టన్ స్టబ్స్ కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా(3/20) మూడు వికెట్లు తీయగా.. జస్ప్రీత్ బుమ్రా(2/18), అర్ష్‌దీప్ సింగ్(2/20) రెండేసి వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్ ఓ వికెట్ తీసాడు.

**నిప్పులు చెరిగిన బుమ్రా..** 177 పరుగుల లక్ష్యఛేధనలో సౌతాఫ్రికాకు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. రీజా హెండ్రిక్స్‌ను బుమ్రా(4) స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే అర్ష్‌దీప్ సింగ్ కీపర్ క్యాచ్‌గా మార్క్‌రమ్(4)ను పెవిలియన్ చేర్చాడు. దాంతో 12 పరుగులకే సౌతాఫ్రికా 2 కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్

# ఫైనల్లో చెలరేగిన విరాట్ కోహ్లి

దక్షిణాఫ్రికాతో ఫైనల్లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమిండియా అదరగొట్టింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి భారత్ 176 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. విరాట్తో పాటు అక్షర్ పటేల్(47) పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్, నోర్జె తలా రెండు వికెట్లు పడగొట్టగా.. జానెసన్, రబాడ ఒక్క వికెట్ సాధించారు.

విరాట్ కోహ్లి ఫిఫ్టీ..
కీలకమైన ఫైనల్లో విరాట్ కోహ్లి ఫామ్లోకి వచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్లో కోహ్లి హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 64 పరుగులతో కోహ్లి బ్యాటింగ్ చేస్తున్నాడు. 18 ఓవర్లకు భారత్ స్కోర్: 150/4

**భారత్ నాలుగో వికెట్ డౌన్.. అక్షర్ పటేల్ ఔట్**

టీమిండియా నాలుగో వికెట్ కోల్పోయింది. 47 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన అక్షర్ పటేల్ రనౌట్ రూపంలో ఔటయ్యాడు. 15 ఓవర్లు ముగిసే సరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. క్రీజులో విరాట్ కోహ్లి(46), దూబే(9) పరుగులతో ఉన్నారు. 12 ఓవర్లకు భారత్ స్కోర్: 93/3

విరాట్ కోహ్లి, అక్షర్ పటేల్ నిలకడగా ఆడుతున్నారు. వీరిద్దరూ నాలుగో వికెట్కు 50 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. 12 ఓవర్లు ముగిసే సరికి భారత్ 3 వికెట్ల నష్టానికి 39 పరుగులు చేసింది. క్రీజులో విరాట్ కోహ్లి(41), అక్షర్ పటేల్(38) పరుగులతో ఉన్నారు. నిలకడగా ఆడుతున్న విరాట్, అక్షర్.. వరుసగా మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత టీమిండియా బ్యాటర్లు నిలకడగా ఆడుతున్నారు. బ్యాటింగ్ ఆర్డర్లో ప్రమోషన్ లభించిన అక్షర్ పటేల్ అద్భుతంగా ఆడుతున్నాడు. 9 ఓవర్లు ముగిసే సరికి భారత్ 3 వికెట్ల నష్టానికి 39 పరుగులు చేసింది. క్రీజులో విరాట్ కోహ్లి(31), అక్షర్ పటేల్(25) పరుగులతో ఉన్నారు.

టీమిండియా మూడో వికెట్ డౌన్.. 34 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. 3 పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. రబాడ బౌలింగ్లో ఔటయ్యాడు. 5 ఓవర్లు ముగిసే సరికి భారత్ 3 వికెట్ల నష్టానికి 39 పరుగులు చేసింది. క్రీజులో విరాట్ కోహ్లి(22), అక్షర్ పటేల్(5) పరుగులతో ఉన్నారు.

భారత్కు బిగ్ షాక్.. ఒకే ఓవర్లో రెండు వికెట్లు: టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. ఒకే ఓవర్లో భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. కేశవ్ మహారాజ్ వేసిన రెండో ఓవర్లో తొలుత రోహిత్ శర్మ ఔట్ కాగా.. అనంతరం రిషబ్ పంత్ పెవిలియన్కు చేరాడు. 3 ఓవర్లు ముగిసే సరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. క్రీజులో విరాట్ కోహ్లి(14), సూర్యకుమార్ యాదవ్(0) పరుగులతో ఉన్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. బార్బోడస్ వేదికగా భారత్–దక్షిణాఫ్రికా ఫైనల్ మ్యాచ్కు విజిల్ మ్రోగింది. ఈ టైటిల్ పోరులో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్లో ఇరు జట్లు ఎటువంటి మార్పులు లేకుండా బరిలోకి దిగాయి.

తుది జట్లు...

**దక్షిణాఫ్రికా:** క్వింటన్ డి కాక్(వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రామ్(కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, కగిసో రబడ, అన్రిచ్ నోర్జే, తబ్రైజ్ షమ్సీ

**భారత్ :** రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా

స్టేడియంకు చేరుకున్న ఇరు జట్లు : ఇక ఫైనల్ మ్యాచ్ కోసం భారత్–దక్షిణాఫ్రికా జట్లు బార్బడోస్లోని కెన్సింగ్టన్ ఓవల్ మైదానానికి చేరుకున్నాయి. ప్రస్తుతం ఇరు జట్లు వామాప్ చేస్తున్నాయి. మరో 30 నిమిషాల్లో టాస్ పడనుంది.

**అభిమానులకు గుడ్‌న్యూస్...**

భారత్–దక్షిణాఫ్రికా ఫైనల్ మ్యాచ్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్. ఫైనల్ జరిగే బార్బోడస్లో ప్రస్తుతం ఎటువంటి వర్షం పడడం లేదు. ప్రస్తుతం ఎండకాస్తోంది. దీంతో మ్యాచ్ సజావుగా జరిగే సూచనలు కన్పిస్తున్నాయి.

**టైటిల్ పోరులో భారత్–దక్షిణాఫ్రికా**

టీ20 వరల్డ్కప్–2024లో తుది సమరానికి సమయం అసన్నమైంది. బార్బోడస్ వేదికగా టైటిల్పోరులో భారత్–దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఈ మెగా టోర్నీలో అజేయంగా నిలిచిన ఇరు జట్లు.. ఆఖరి పోరులో తాడోపేడో తెల్చుకోనున్నాయి. భారత్ తమ రెండో టీ20 వరల్డ్కప్ ట్రోఫీపై కన్నేయగా.. సౌతాఫ్రికా తొలి సారి వరల్డ్కప్పు ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. ఇరు జట్లు సమవుజ్జీగా ఉన్నాయి. ఈ టైటిల్ పోరులో ఎవరిది పై చేయో మరి కొన్ని గంటల్లో తేలిపోనుంది.





# చరిత్ర సృష్టించిన టీమిండియా

## టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక స్కోర్ నమోదు

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టెస్ట్ క్రికెట్లో ఓ ఇన్నింగ్స్లో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. స్వదేశంలో సౌతాఫ్రికా మహిళల జట్టుతో జరుగుతున్న మ్యాచ్లో టీమిండియా ఈ రికార్డును సాధించింది. ఈ మ్యాచ్లో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 6 వికెట్ల నష్టానికి 603 పరుగులు చేసింది. ఈ మ్యాచ్కు ముందు ఓ టెస్ట్ ఇన్నింగ్స్లో అత్యధిక స్కోర్ రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉండేది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 575 పరుగులు చేసింది. ఓవరాల్గా మహిళల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా 600 స్కోర్ దాటిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్లో టీమిండియా మరో ప్రపంచ రికార్డు కూడా నెలకొల్పింది. టెస్టు క్రికెట్లో తొలి రోజుతో పాటు ఒకే రోజు అత్యధిక పరుగులు చేసిన జట్టుగా రికార్డు సృష్టించింది. 1935లో న్యూజిలాండ్పై ఇంగ్లండ్ చేసిన 431 పరుగులు టెస్ట్లో తొలి రోజుతో పాటు ఒకే రోజు చేసిన అత్యధిక స్కోర్గా ఉండింది.

టెస్ట్ క్రికెట్ చరిత్రలో టాప్–5 టీమ్ స్కోర్లు..
భారత్– 603/6
ఆస్ట్రేలియా– 575/9
ఆస్ట్రేలియా– 569/6; ఆస్ట్రేలియా– 525
న్యూజిలాండ్– 517/8

కాగా, సౌతాఫ్రికాతో మ్యాచ్లో టీమిండియా బ్యాటర్లు శతకాల మోత మోగించి పరుగుల వరద పారించారు. ఓపెనర్ షఫాలీ వర్మ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ (194 బంతుల్లో 205) నమోదు చేయగా... మరో ఓపెనర్ స్మృతి మంధన (149) టెస్ట్లో తన రెండో సెంచరీ సాధించింది. మంధన, షఫాలీతో పాటు జెమీమా రోడ్రిగెజ్ (55), హర్మన్ప్రీత్ (69), రిచా ఘోష్ అర్ధ సెంచరీలతో రాణించడంతో భారత్ తొలి ఇన్నింగ్స్ను 603 పరుగుల వద్ద (6 వికెట్ల నష్టానికి) డిక్లేర్ చేసింది.

భారత ఇన్నింగ్స్లో మరిన్ని హైలైట్స్..

2 మిథాలీ రాజ్ (214బీ 2002లో ఇంగ్లండ్పై) తర్వాత టెస్టుల్లో డబుల్ సెంచరీ సాధించిన రెండో భారతీయ మహిళా క్రికెటర్గా షఫాలీ నిలిచింది. 292 తొలి వికెట్కు షఫాలీ, స్మృతి జోడించిన పరుగులు. ఇది కొత్త ప్రపంచ రికార్డు. 2004లో పాక్ ఓపెనర్లు సాజీదా, కిరణ్ బలూచ్లు విండీస్పై తొలి వికెట్కు 241 పరుగులు జతచేశారు.

# స్వదేశంలో శ్రీలంకకు చుక్కెదురు




సొంత దేశంలో శ్రీలంక మహిళల క్రికెట్ జట్టుకు చుక్కెదురైంది. ద్వీప దేశం.. మరో ద్వీప దేశమైన వెస్టిండీస్ చేతిలో ఓటమిపాలైంది. మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లో వెస్టిండీస్.. 2–1 తేడాతో శ్రీలంకను ఓడించింది. హంబనతోట వేదికగా జరిగిన నిర్ణయాత్మకమైన మూడో టీ20 వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. చమారీ ఆటపట్టు (38), హర్షిత మాధవి (28), కవిష దిల్హారి (26) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో ఆలియా అలెన్, అఫీ ఫ్లెచర్ తలో 2 వికెట్లు.. చినెల్ హెన్రీ, రమ్హరాక్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 142 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన విండీస్.. 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. హేలీ (49), క్యాంప్బెల్ (41 నాటౌట్), స్టెఫానీ టేలర్ (33) విండీస్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.

లంక బౌలర్లలో కావ్య కవింది 2, సుగందిక కుమారి, కవిష దిల్హారి తలో వికెట్ పడగొట్టారు. కాగా, ఈ సిరీస్లోని తొలి మ్యాచ్ శ్రీలంక నెగ్గగా.. విండీస్ వరుసగా రెండు, మూడు మ్యాచ్లు గెలిచి సిరీస్ కైవసం చేసుకుంది. టీ20 సిరీస్కు ముందు ఇరు జట్ల మధ్య జరిగిన వన్డే సిరీస్ను శ్రీలంక 3–0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్లో కోసం వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు శ్రీలంకలో పర్యటించింది.

# ద్రవిడ్‌కు చివరి మ్యాచ్..

టీ20 వరల్డ్కప్ 2024 చివరి అంకానికి చేరింది. బార్బడోస్ వేదికగా భారత్–సౌతాఫ్రికా మధ్య ఇవాళ (జూన్ 29) జరుగబోయే ఫైనల్తో మెగా టోర్నీ ముగుస్తుంది. ఈ మ్యాచ్ టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్కు చివరిది. భారత హెడ్ కోచ్గా ద్రవిడ్ పదవీకాలం ఈ మ్యాచ్తో ముగుస్తుంది. టైటిల్ గెలిచి ద్రవిడ్కు ఘనంగా వీడ్కోలు పలకాలని టీమిండియా ఆటగాళ్లు భావిస్తున్నారు. భారత క్రికెట్ అభిమానులు సైతం ఇదే కోరుకుంటున్నారు. కోచ్గా ద్రవిడ్ టీమిండియాకు ఎనలేని సేవలనందించాడు. ద్రవిడ్ ఆధ్వర్యంలో టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్, వన్డే ప్రపంచకప్ ఫైనల్ లాంటి ప్రతిష్టాత్మకమైన మ్యాచ్లు ఆడింది. ఇప్పుడు టీ20 ప్రపంచకప్ ఫైనల్ ఆడనుంది. తన హయాంలో భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన ద్రవిడ్కు ఒక్క ఐసీసీ టైటిల్ గెలవలేదన్న లోటు మిగిలిపోయింది. ఈ ప్రపంచకప్తో ఆ లోటు తీర్చుకోవాలని ద్రవిడ్ పట్టుదలగా ఉన్నాడు. ఇందుకోసం అతను బాయ్స్ను (టీమిండియా క్రికెటర్లను) సమాయత్తం చేస్తున్నాడు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దైనా (రిజర్వ్ డేలో కూడా) భారత్ సంయుక్త విజేతగా నిలుస్తుంది కానీ.. అది ద్రవిడ్కు అంత సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. భారత ఆటగాళ్లకు, అభిమానులకు కూడా సంయుక్త విజేతలుగా నిలవడం ఇష్టం లేదు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మ్యాచ్ జరిగి. అందులో టీమిండియా విజేతగా నిలవాలని యావత్ భారత దేశం కోరుకుంటుంది. భారత్ చివరిసారి ప్రపంచకప్ టైటిల్ను (వన్డే) 2011లో సాధించింది.




టీ20 వరల్డ్కప్ను 2007 అరంగేట్రం ఎడిషన్లో గెలిచింది. ఈ సారి టీమిండియా టైటిల్ సాధిస్తే.. ప్రపంచకప్ కోసం 13 ఏళ్ల నిరీక్షణకు తెరపడినట్లవుతుంది. మరోవైపు ఈ వరల్డ్కప్లో మరో ఫైనలిస్ట్ అయిన సౌతాఫ్రికా కూడా ఈసారి ఎట్టి పరిస్థితుల్లో టైటిల్ గెలవాలని పట్టుదలగా ఉంది. రాకరాక వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానులు కోరుకుంటున్నారు. సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క వరల్డ్కప్ టైటిల్ కూడా గెలవలేదు. ఫైనల్స్కు చేరడం కూడా ఆ జట్టుకు ఇదే మొదటిసారి. కాబట్టి సౌతాఫ్రికా కూడా టైటిల్ సాధించే విషయంలో కృత నిశ్చయంతో ఉంది. మరి ఎవరు టైటిల్ గెలుస్తారో వేచి చూడాలి.

# వేట్టాయన్‌తో సేనాపతి

యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ జులై 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 సినిమాను లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మించారు. అయిదు సంవత్సరాలుగా ప్రేక్షకులు ఇండియన్ 2 కోసం ఎదురు చూస్తున్నారు. తెలుగు లో భారతీయుడు 2 టైటిల్ తో రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. దేశ వ్యాప్తంగా చిత్ర యూనిట్ సభ్యులు ముఖ్యంగా కమల్ హాసన్, సిద్దార్థ్, శంకర్ లు చక్కర్లు కొడుతో ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న విషయం తెల్సిందే. ప్రమోషన్ లో భాగంగా లైకా ప్రొడక్షన్స్ వారు ఈ ఫోటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం జరిగింది. భారతీయుడు 2 స్టార్ సేనాపతితో వెట్టైయన్ స్టార్ రజినీకాంత్ కలిసిన ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇండియన్ 2 మరియు వెట్టైయన్ సినిమాలను లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న విషయం తెల్సిందే. అందుకే లైకా ప్రొడక్షన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సుందర్ రాజన్ ఇద్దరు సూపర్ స్టార్స్ తో కలిసి ఫోటో దిగాడు. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్‌ను ఒకే ఫ్రేమ్ లో చూడటంతో ప్రేక్షకులు మరియు ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ అవుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## 'కల్కి 2898 ఎడి' విజయం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది

విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపస్ 'కల్కి 2898 ఎడి'. ఈ విజువల్ వండర్ లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్ లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సి. అశ్వనీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఎడి' జూన్ 27న గ్రాండ్ గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల



ప్రేక్షులని మహా అద్భుతంగా అలరించి, యునానిమాస్ ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో నిర్మాత సి. అశ్వినీదత్ విలేకరుల సమావేశంలో 'కల్కి 2898 ఎడి' విశేషాలని పంచుకున్నారు.

**కల్కి 2898 ఎడి పై మీ అంచనాలు ఏమిటి ? మీ అంచనాలకి తగ్గ రిజల్ట్ ఎలా వచ్చింది ? ఎంత హ్యాపీ గా వున్నారు ?**

చాలా చాలా హ్యాపీగా వున్నాను. నిన్న మార్నింగ్ షో నుంచే.. తెలుగు రాష్ట్రాలు, ముంబై, మద్రాస్, బెంగళూరు, ప్రపంచవ్యాప్తంగా రెవల్యూషనరీ రిపోర్ట్ వచ్చింది. నేను ఏదైతే అనుకున్నానో అలాంటి అఖండ విజయం వచ్చింది. హ్యాట్సప్ టు నాగ్ అశ్విన్. ఐయామ్ వెరీ వెరీ హ్యాపీ.

**నాగ్ అశ్విన్ గత రెండు సినిమాలు చాలా సెన్సిబుల్ గా వుంటాయి. తను ఇలాంటి వైల్డ్ డెప్త్ వున్న సబ్జెక్ట్ ని హ్యాండిల్ చేయగలడనే కాన్ఫిడెన్స్ మీకు ఎప్పుడు వచ్చింది?**

-తన మొదటి సినిమా నుంచి తనతో జర్నీ చేస్తున్నాం. తను ఎంత పెద్ద సినిమా అయినా తీయగలడనే కాన్ఫిడెన్స్ నాకు మొదటి నుంచి వుంది. అదే మా అమ్మాయిలతో చెప్పాను. తను ఏ సబ్జెక్ట్ చెప్పినా వెంటనే దూకేయమని అన్నాను. ఈ శతాబ్దంలో ఒక దర్శకుడు మా ఇంట్లోనే దొరికాడు( నవ్వుతూ).

– నా మొదటి సినిమా ఎదురులేని మనిషి నుంచి ఇప్పటివరకూ దర్శకుడు చెప్పింది వినడం, తనకు కావల్సినది సమకూర్చడం తప్పా మరో డిస్కర్షన్ పెట్టను. ఇది అందరికీ తెలుసు.

– కల్కి 2898 ఎడి మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ ఇంకా ఏం కావాలని అడగడం తప్పా నేను ఎప్పుడు ఎక్కడ ఇంటర్ఫియర్ కాలేదు.

**అమితాబ్ గారిని నాగ్ అశ్విన్ చాలా అద్భుతంగా చూపించారు కదా.. ఆయన్ని అలాంటి పాత్రలో చూడటం మీకు ఎలా అనిపించింది ?**

డైరెక్టర్ గారు ఏం అనుకున్నారో అలానే తీస్తారని తెలుసు, అలానే తీశారు కూడా. హ్యాట్సప్ టు హిమ్.

**అమితాబ్ గారు, నిర్మాతగా మీకు గౌరవం ఇస్తూ మీ కాళ్ళకి నమస్కారించినప్పుడు మీ ఫీలింగ్ ఏమిటి ?**

నాకు తలకాయ కొట్టేసినంత పనైయింది (నవ్వుతూ). మేము కలిసినప్పుడు పరస్పరం నమస్కరించుకుంటాం. అక్కడితో ఆగిపోతాం. అయితే స్టేజ్ మీద మాత్రం ఆయన అలా చేయడం నేను అస్సల్ ఊహించలేదు. అమితాబ్ గారు లెజెండ్. హ్యాట్సప్ టు హిమ్.

**ఇందులో 'బుజ్జి' ని కూడా ఒక పాత్ర చేశారు.. ఈ ఆలోచన చెప్పినపుడు ఎలా అనిపించింది ?**

ఇదంతా నాగ్ అశ్విన్ విజన్. ఈ కాన్సెప్ట్ గురించి చెప్పినప్పుడు చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాలో చాలా గొప్పగా ప్రజెంట్ చేశారు.

**ఈ కథ అనుకున్నప్పుడే పార్ట్ 2 ఐడియా ఉందా ?**

అవునండీ. ఈ స్టొరీ అనుకున్నప్పుడే పార్ట్ 2 థాట్ వచ్చింది. కమల్ గారు ఎంటరైన తర్వాత పార్ట్ 2 డిసైడ్ అయిపోయాం. కమల్ గారిది అద్భుతమైన పాత్ర.

**పార్ట్ 2 రిలీజ్ ఎప్పుడు ?**

ఇప్పుడే ఏం తెలీదండి. నెక్స్‌ట్ ఇయర్ సమ్ వేర్ ఈ టైంలోనే రావచ్చు.

**వైజయంతీ మూవీస్ నుంచి రాబోయే సినిమాలు గురించి ?**

శ్రీకాంత్ గారి అబ్బాయితో ఓ సినిమా వుంటుంది. అలాగే దుల్కర్ సల్మాన్ తో ఓ సినిమా చేస్తున్నాం.

## 'రౌతు కా రాజ్' స్ట్రీమింగ్

ఇండియాలో అతి పెద్దదైన ఓటీటీ ఫ్లాట్ ఫామ్ జీ5. ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించటంలో తన ప్రత్యేకతను జీ 5 నిరూపించుకుంటేనే ఉంది. అందులో భాగంగా డైరెక్ట్ డిజిటల్ ఫిల్మ్ 'రౌతు కా రాజ్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ థ్రిల్లింగ్ మిస్టరీ ఫిల్మ్‌ను ఆనంద్ సురాపూర్ దర్శకత్వంలో జీ స్టూడియోస్, ఫాట్ ఫిష్ రికార్డ్స్ నిర్మించాయి. బాలీవుడ్ విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఇందులో సమర్ధవంతమైన పోలీస్ ఆఫీసర్ దీపక్ నేగి పాత్రలో నటించారు. ఉత్తరాఖండ్‌లోని రౌతు కీ బేలి అనే పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో రాజేష్ కుమార్, అతుల్ తివారీ, నారాయణి శాస్త్రి కీలక పాత్రలు పోషించారు. గత ఏడాది జీ5లో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న హడ్డీ తర్వాత జీ5, జీ స్టూడియోస్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'రౌతు కా రాజ్' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పదిహేనేళ్లుగా ఒక హత్య వంటి పెద్ద నేరం జరగని ఒక పట్టణంలోని అంధుల పాఠశాలలో వార్డెన్ అనుమానాస్పద మరణిస్తాడు. అతన్ని ఎవరు.. ఎందుకు చంపారనే పాయింట్ మీద రౌతు కా రాజ్ సినిమాను రూపొందించారు. ఆ ప్రాంతానికి చెందిన పోలీస్ స్టేషన్‌లోని స్టేషన్ హెడ్ ఆఫీసర్ దీపక్ నేగి (నవాజుద్దీన్ సిద్ధిఖీ), స్టేషన్‌లోని ఇన్‌స్పెక్టర్ దిమ్రి (రాజేష్ కుమార్)తో కలిసి కేసుని చేదించటానికి రంగంలోకి దిగుతాడు. సినిమాలోని ప్రధాన పాత్రల మధ్య చక్కటి హాస్యం కలగలిసిన సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించారు.





## జెట్ ఫైటర్‌గా...?

ఫిట్ నెస్ ఫ్రీక్ దిశా పటానీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్.. టాలీవుడ్..కో లీవుడ్ అంటూ మూడు భాషల్ని దున్నస్తుంది. ఇటీవలే కల్కి 2898తో పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగు పెట్టింది. అమ్మడికి తొలి పాన్ ఇండియా సినిమా మంచి ఐటెంటిటీని తెచ్చి పెట్టింది. తదుపరి కంగువాతోనే అలరించడానికి రెడీ అవుతోంది. ఇందులో సూర్య సరసన నటించడంతో! సౌత్ లో దిశ రేంజ్ మారిపోతుంది? అన్న అంచనాలు ఏర్పడుతున్నాయి. అటు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. కెరీర్ పరంగా ఎలాంటి ఢోకా లేదు. మునుపటి కంటే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంది. అయితే సినిమాల్లోకి రావడం వల్ల తన డ్రీమ్‌ని మాత్రం త్యాగం చేయాల్సి వచ్చిందని తెలిపింది. సినిమాల్లో నటించాలని ఎప్పుడూ అనుకోలేదుట. అనుకోకుండా ఈ రంగం వైపు వచ్చినట్లు తెలిసింది. ఇంట్లో అంతా ప్రభుత్వ ఉద్యోగులు అట. తండ్రి పోలీస్ అధికారి కాగా, తల్లి హెల్త్ డిపార్ట్ మెంట్ ఇన్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారుట. ఇక బ్రదర్ లెఫ్ట్ నెంట్ కల్నల్. అతడి స్ఫూర్తితోనే దిశ కూడా దేశ సేవలో భాగమవ్వాలనుకుందిట. దీనిలో భాగంగా ఆర్మీలో ఫైటర్ జెట్‌లను నడిపే పైలెట్ అవ్వాలనుకుందిట. అందుకు అవసరమైన శిక్షణ కూడా తీసుకుందిట. అలాగే రాత పరీక్షకు సంబంధించి సన్నధం కూడా అయిందిట. కానీ కెరీర్ తాను అనుకు న్నట్లు జరగకపోవడంతో నటిగా మారాల్సి వచ్చిందని తెలిపింది.

## అక్టోబర్ 10న 'కంగువ'

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీని అక్టోబర్ 10 దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిసున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటి దాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకో బోతోందీ సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కం గువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీగా 'కంగువ' సినిమాపై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



## యాంటీ డ్రగ్స్ యాడ్‌కు దర్శకత్వం వహించిన సంజీవ్ రెడ్డి

డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో కోసం యాంటీ డ్రగ్ యాడ్‌ను తయారుచేసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ యాడ్ కు దర్శకత్వం వహించారు యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి. ఈ యాడ్ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రిలీజైంది. ఈ యాడ్ ను టామాడ మీడియా ఎగ్జిక్యూట్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ యాడ్ గురించి ట్వీట్ చేస్తూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చేవారం నుంచి ఈ యాడ్‌ను తెలంగాణలోని ప్రతి థియేటర్ లో ప్రదర్శించబోతున్నారు. డ్రగ్స్ కు బానిస కావడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు ఎలా పాడుచేసుకుంటున్నారో ఈ యాడ్ లో ఆకట్టుకునేలా తెరకెక్కించారు సంజీవ్ రెడ్డి. డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారిపై చర్యలు తీసుకుంటూనే డ్రగ్స్ కు బానిసైన వారికి చేయూత అందించి, వారిని మళ్లీ మంచి మార్గంలో పెట్టేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎలాంటి సపోర్ట్ అందిస్తుందో ఈ యాడ్ లో ఎఫెక్టివ్ గా చూపించారు సంజీవ్ రెడ్డి.



## "కూర్మనాయకి" ప్రాజెక్ట్ లోకి వెల్కమ్ చెప్పిన టీమ్

టాలీవుడ్ లో తెరకెక్కుతున్న మరో భారీ సోషియో ఫాంటసీ మూవీ "కూర్మనాయకి". ఈ చిత్రాన్ని ఎంఎం క్రియేషన్స్, కాలభైరవ ప్రొడక్షన్స్‌తో కలిసి రోషన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో కె విజితా రావ్ నిర్మిస్తున్నారు. స్నిగ్ధ మణికాంత్ రెడ్డి, పూజ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటిదాకా రానటువంటి కథా కథనాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు హర్షవర్ధన్ కడియాల. వరలక్ష్మీ శరత్ కుమార్, సాయి కుమార్, అతిరారాజ్, వీటీవీ గణేష్ కీ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ శివాజీ ఓ ప్రధాన పాత్రను పోషించనున్నారు. ఈ రోజు శివాజీ బర్త్ డే సందర్భంగా ఆయనను పుట్టినరోజు విశెస్ తో ప్రాజెక్ట్ లోకి వెల్కమ్ చేస్తూ స్పెషల్ వీడియో రిలీజ్ చేసింది కూర్మనాయకి టీమ్. శివాజీ ఈ చిత్రంలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నట్లు ఈ వీడియో ద్వారా తెలుస్తోంది.





నిఖితాశర్మ

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044